


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



జెత్వానీ కేసులో ఎవరినీ బలి చేయలేదు..

బాధిత మహిళకు

## న్యాయం చేస్తున్నాం

- హోం మంత్రి అనిత స్పష్టీకరణ

5

# ఇది.. అత్యుత్తమ ప్యాకేజీ!



- గతంలో.. ఏ ప్రభుత్వం చేసింది లేదు..
- కష్టాలున్నా.. మానవత్వంతో ముందుకొస్తున్నా
- ప్రతి ఇంటికీ రూ.25 వేల ఆర్థిక సాయం
- దెబ్బతిన్న చిరు వ్యాపారులకూ రూ.పాతికవేలు
- ఎంఎస్ఎంఈల టర్నోవర్‌బట్టి పరిహారం
- బాధిత రైతులకూ పూర్తిస్థాయి ఆర్థిక భరోసా
- చేనేత, మత్స్యకార వర్గాలకూ వరద పరిహారం
- బాధితులకు ఆహార సరఫరాలో లోటు చేయలేదు
- నష్టపోయిన ప్రతి ఒక్కరినీ అన్నివిధాలా ఆదుకుంటా
- వరద ప్యాకేజీ ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- ప్రభుత్వ సహాయక చర్యల కృషిని ప్రశంసిస్తున్నారని వ్యాఖ్య

రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కృష్ణా, బుడమేరు వరదలు సంభవించి విజయవాడ నగరాన్ని అతలాకుతం చేశాయి. కేవలం పదిరోజుల్లో ప్రభుత్వాన్నే పరుగులెత్తించి.. అసాధారణ సహాయక చర్యలతో పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చిన సీఎం చంద్రబాబు.. బాధిత కుటుంబాలకు అత్యుత్తమ ప్యాకేజీ ప్రకటించి.. కష్టంలోవున్న వరద బాధితులకు పూర్తి ఆర్థిక భరోసా నిచ్చారు. గత పాలకుడి నిర్వాకంతో రాష్ట్రం ఆర్థికంగా సతమతమవుతున్నా.. ఎన్డీయే సర్కారు మాత్రం మానవతా దృక్పథంతో సంతృప్తికరమైన ప్యాకేజీ ప్రకటించడం.. బాధిత కుటుంబాలు మరింత త్వరగా తేరుకునేందుకు అవకాశమిచ్చేదే. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముంపునకు గురైన ప్రతి ఇంటికీ రూ.25వేల సాయం ప్రకటించారు. ఫస్ట్‌ఫ్లోర్‌లో ఉన్న పోర్షనులూ వరదకు గురైతే వారికీ రూ.10వేల సాయం ప్రకటించారు. వరద దెబ్బతిన్న చిరు వ్యాపారులకు రూ.పాతికవేలు, బాధిత వరి రైతుకు హెక్టార్టుకు రూ.పాతికవేలు ప్రకటించారు. కమర్షియల్, ఉద్యాన, కూరగాయ పంటలకూ ఆయా క్రాప్‌సు బట్టి ప్యాకేజీలు ప్రకటించారు. అలాగే, ఎంఎస్ఎంఈల టర్నోవర్‌బట్టి మూడు విభాగాలుగా పరిహారం, చేనేత, మత్స్యకార వర్గాలకూ గతంలో ఏ ప్రభుత్వం ప్రకటించని విధంగా వరద ప్యాకేజీని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

- వివరాలు 2 లో..



సీట్లు త్యాగం చేసిన

## నేతలను గౌరవిస్తాం

- మంచిస్థానంలో ఉంచుతాం
- పార్టీ నేతల సమావేశంలో సీఎం చంద్రబాబు

- వివరాలు 10 లో..

ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ..!

## అక్టోబర్ 1నుంచి నూతన మద్యం విధానం

- క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించుకున్నాం
- 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం
- గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు
- నూతన మద్యం పాలసీపై కేబినెట్ సబ్‌కమిటీ వెల్లడి
- ఎక్సైజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించిన వైసీపీ
- నాసిరకాలతో ప్రజారోగ్యాన్ని దెబ్బతీశారు
- మద్య నిషేధానికి మాటిచ్చి.. దోపిడీ సాగించారు
- జె బ్రాండ్లతో వేలకోట్లు గత పాలకుల జేబుల్లోకి..
- మల్టీ నేషనల్ కంపెనీలు వెనక్కిపోయాయని వ్యాఖ్య

5 లో






ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

## ఫైనల్లో చైనాపై గెలుపు

19



వరదల్లో సర్వం కోల్పోయాం,

## ఆదుకోండి

- అక్రమ కేసులతో వైసీపీ నేతలు వేధిస్తున్నారు, న్యాయం చేయండి
- 31వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాల వెల్లువ
- ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని మంత్రి భరోసా

6 లో

## విద్యుత్ స్టోరేజీపై ప్రత్యేక దృష్టి

- సౌర, పవన్ విద్యుత్ ప్రాజెక్టుల హబ్‌గా ఏపీ
- రెన్యువబుల్ ఎనర్జీ సదస్సులో మంత్రి గొట్టిపాటి

- వివరాలు 10 లో..

## బీసీలకు పూర్వవైభవం

- సమగ్రాభివృద్ధికి సిద్ధమవుతున్న ప్రణాళికలు
- బీసీ సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమగ్ర సమీక్ష
- రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత వెల్లడి



- వివరాలు 4 లో..

వైసీపీకి ఓటు వేయలేదని

## మహిళపై అత్యాచారం

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌కు న్యాయం కోసం వచ్చిన మహిళ
- టీడీపీ నేతలకు వినతులు ఇచ్చేందుకు పోటెత్తిన జనం
- ఆస్తులు కొట్టేసి కన్నతల్లికి కూడుపెట్టని కొడుకులు
- ఫోర్జరీ పత్రాలతో భూమి కాజేసేందుకు యత్నం



- వివరాలు 9 లో..

## ఏడుకొండల స్వామితో పెట్టుకోవద్దు

- జగన్‌కు మంత్రి లోకేష్ హెచ్చరిక

8 లో


## 100 రోజుల ఎన్డీఏ పాలన... అభివృద్ధి, సంక్షేమాలు...

3



# ఇది.. అత్యుత్తమ ప్యాకేజీ!

- గతంలో.. ఏ ప్రభుత్వం చేసింది లేదు..
- కష్టాలున్నా.. మానవత్వంతో ముందుకొస్తున్నా
- ప్రతి ఇంటికీ రూ.25 వేల ఆర్థిక సాయం
- దెబ్బతిన్న చిరు వ్యాపారులకూ రూ.పాతికవేలు
- ఎంఎస్ఎంఈల టర్నోవర్‌బట్టి పరిహారం
- బాధిత రైతులకూ పూర్తిస్థాయి ఆర్థిక భరోసా
- చేనేత, మత్స్యకార వర్గాలకూ వరద పరిహారం
- బాధితులకు ఆహార సరఫరాలో లోటు చేయలేదు
- నష్టపోయిన ప్రతి ఒక్కరినీ అన్నివిధాలా ఆదుకుంటా
- వరద ప్యాకేజీ ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- ప్రభుత్వ సహాయక చర్యల కృషిని ప్రశంసిస్తున్నారని వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కృష్ణా, బుడమేరు వరదలు సంభవించి విజయవాడ నగరాన్ని అతలాకుతం చేసినప్పటికీ, కేవలం పదిరోజుల్లో అందరి సహకారంతో నగరంలో పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ వరదవల్ల నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబాన్నీ అన్ని విధాలుగా ఆదుకునేందుకు అత్యుత్తమ ప్యాకేజీ రూపొందించి అమలు చేయడం జరుగుతుందంటూ ప్యాకేజీ వివరాలను చంద్రబాబు ప్రకటించారు.

'గతంలో ఎప్పుడు లేనివిధంగా భారీస్థాయిలో కురిసిన వర్షాలవల్ల కృష్ణానదిలో 11.43 లక్షల క్యూసెక్కుల వాటర్ రావడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. నిజానికి ఈ ప్రాజెక్టు 11.09 లక్షల క్యూసెక్కుల వాటర్ డిశ్చార్జ్ చేసే సామర్థ్యంతో రూపొందించారు. తొలి ఆనకట్టు 100 ఏళ్ల క్రిందట, ప్రస్తుత ప్రాజెక్టు 75 ఏళ్లక్రిందట నిర్మించి దాదాపు 175 ఏళ్ల పురాతనమైన ఈ ప్రాజెక్టులోకి ఒకేసారి 11.43 లక్షల క్యూసెక్కుల వరద రావడం భారీ విపత్తుకు కారణమైంది' అని చంద్రబాబు వివరించారు. అదే సమయంలో బుడమేరు కూడా పొంగడంవల్ల విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయని, దాదాపు ఏడురోజులపాటు 6-7 అడుగులమేర నీరు నగరంలోని పలు ప్రాంతాల్లో నిలిచిపోయిందన్నారు. అదేవిధంగా తమహయాంలో ప్రారంభించిన బుడమేరు ఆధునీకరణ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం కూడా మరొక కారణమని అంటూ, బుడమేరు పరీవాహక ప్రాంతం పూర్తిగా దురాక్రమణలు, కబ్జాలు గురవ్వడం ఇంకో కారణమన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందినవారి బోట్లు ఒక్కోటి 40 మెట్రిక్ టన్నులుండే 3 బోట్లను కృష్ణా నదిలో వదిలిపెట్టడంవల్ల అవి వచ్చి నేరుగా కౌంటర్ వెయిట్‌ను ఢీకొట్టడంవల్ల అవి ఇరిగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మొన్నటివరకు వాటికి రిపేర్లు చేయడంతోపాటు, ఆ బోట్లను తీయడానికి ఎంత కష్టపడటం జరిగిందో అందరూ చూశారన్నారు. రాష్ట్రంలో ఉండే గజ ఈతగాళ్లు, అనుభవం ఉన్నవాళ్లు వచ్చినా తీయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినా అన్ని సమస్యలను అధిగమించి తగు చర్యలు తీసుకుంటున్నట్టు చంద్రబాబు వివరించారు. నాతో పాటు మా మంత్రివర్గం, ఉన్నతాధికారులు పది రోజులపాటు రేయింబవళ్లు పర్యవేక్షించడం వల్ల నగరంలో పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈనెల 20కి 100 రోజులవుతుందని, ఈలోగానే ఎదురైన విపత్కరమైన పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడం జరిగిందన్నారు.

వరద విపత్తునుండి ప్రజలను కాపాడేందుకు తమ ప్రభుత్వం చేసిన అవిరళ కృషిని రాష్ట్రంతోపాటు దేశం మొత్తం గుర్తించిందన్నారు. నేను అహ్మదాబాద్ వెళ్లినప్పుడు ఈ విషయాన్ని అందరూ ప్రస్తావిస్తూ ప్రభుత్వం చేసిన అవిరళ కృషిని ఎంతగానో మెచ్చుకున్నారన్నారని చంద్రబాబు ప్రస్తావించారు. అదేవిధంగా పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారని, వారందరికీ పేరుపేరునా రాష్ట్ర ప్రభుత్వం తరపున, 5 కోట్ల ప్రజల తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

ప్యాకేజీ వివరాలను చంద్రబాబు ప్రకటిస్తూ.. విజయవాడ నగరంలోని 32 వార్డుల్లోని 179 సచివాయాల్లోని వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు పాడైపోయిన గృహోపకరణాల మరమ్మతుకు తగు చర్యలు కూడా తీసుకుంటున్నట్టు చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజ్ ప్రకారం 32వార్డుల్లోని 179 సచివాలయాల పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్ నీట మునిగిన వాళ్లందరికీ రూ.25 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని, ఒక ఇంటికి రూ.25 వేలు ఇవ్వడమనేది చరిత్రలో ఇది మొదటిసారన్నారు. ఒకప్పుడు రూ.4 వేల రూపాయలు ఇచ్చిన పరిస్థితి ఉందన్నారు. వరద సమయంలో ఏ ఒక్కరికీ భోజనాల విషయంలో ఏమాత్రము లోటుచేయలేదని, రాయితీపై కూరగాయలు, 25 కేజీల బియ్యం, కేజీ పామాయిల్, కేజీ పంచదార, కేజీ పప్పు, రెండు కేజీల ఉల్లిపాయలు, రెండుకేజీల ఆలుగడ్డలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి రూ.25 వేల ఆర్థికసాయం చేస్తున్నామన్నారు.

అదేవిధంగా ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్, అపైన అంతస్తుల్లో ఉండే అందరికీ రూ.10 వేల ఆర్థికసాయం చేస్తామన్నారు. వరదలో నీటమునిగిన ఇతర ప్రాంతాలకు చెందినవారికి కూడా రూ.10 వేలు సాయం అందజేస్తామన్నారు. కిరాణా షాపులు, టీ కొట్లు వంటి షాపులున్న అందరికీ రూ.25 వేల సాయం అందచేస్తామన్నారు.

అదేమాదిరిగా రిజిస్టర్ చేసుకున్న ఎంఎస్ఎంఈలకు టర్నోవర్ రూ.40 లక్షలకంటే తక్కువవుంటే వాళ్లందరూ జీఎస్టీ ఫైల్ చేయాల్సిన పనిలేదని, జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకోనివాళ్లకి రూ.50 వేలు ఇస్తామన్నారు. అదే సమయంలో ఎంఎస్ఎంఈలు రూ.40 లక్షలనుంచి రూ.1.5 కోట్లు టర్నోవర్ ఉన్నవాళ్లకి రూ.లక్ష ఇస్తామన్నారు. అలాగే రూ.1.5 కోట్లు ఆపైనవుంటే రూ.1.5 లక్షలు ఇస్తామన్నారు. టూవీలర్స్‌కు ఇన్సూరెన్స్ క్లెయిమ్, రిపేర్లు చేసుకునేందుకు సహకరిస్తున్నామన్నారు. ఇప్పటివరకు రూ.71.50 కోట్లకు క్లెయిమ్‌కు సంబంధించి 9,088 వెహికల్స్ క్లెయిమ్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వీటిలో 2,345 క్లెయిమ్స్ సెటిలయ్యాయని, రూ.6.21 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. 6,748 క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయని, ఇందుకు రూ.65.29 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని సీఎం చంద్రబాబు అన్నారు. విపత్తుల నిర్వహణకై కేంద్రం ఇచ్చిన కలామిటీ ఫండ్ దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చుపెట్టి వాటికి ఎటువంటి లెక్కలు చూపకపోవడం వల్ల కేంద్రంనుండి రావాల్సిన నిధులు ఆగిపోయాయన్నారు. గత ప్రభుత్వం పోలవరం నిధులతో పాటు పంచాయతీరాజ్‌లో ఫైనాన్స్ కమిషన్ డబ్బులు రూ.990 కోట్లు డైవర్ట్ చేయడం జరిగిందన్నారు. ఎంతో కష్టకాలంలో రూ.990 కోట్లు ఇచ్చి రూ.1,100 కోట్లు మళ్లీ తీసుకు రావడం జరిగిందన్నారు. రూ.1650 కోట్లు ధాన్యం ఇచ్చిన రైతులకు బకాయిలుంటే అవి మేమే చెల్లించిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రూ.10.50 లక్షల కోట్లు అప్పుతో పాటు పెద్దఎత్తున పెండింగ్ బిల్లు చెల్లించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రూ.518 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కేంద్రానికి లేఖ రాస్తున్నామన్నారు.

## రైతులకు పూర్తిస్థాయి భరోసా..

వరదల కారణంగా నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. రైతుకు సాయం ప్రకటిస్తూ.. హెక్టార్ వరికి రూ.25 వేలు, ఎకరాకు రూ.10 వేలు సాయం అందిస్తామన్నారు. హెక్టార్ పత్తికి రూ.25 వేలు, వేరుశనగకు రూ.25 వేలు, హెక్టార్ చెరకుకు రూ.25 వేలు, హెక్టార్ పొగాకుకు రూ.15 వేలు, హెక్టార్ మొక్కజొన్న, రాగికి రూ.15 వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. హెక్టార్ సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకుకు రూ.15 వేలు. జనపనార, కొర్రలు, సామలకు రూ.15 వేలు, పసుపు, అరటికి రూ.35 వేల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. కూరగాయలకు రూ.25 వేలు, మిరపకు రూ.35 వేలు, బొప్పాయికి రూ.25 వేలు, టమాటకు రూ.25 వేలు, జామకు రూ.35 వేలు, పూలకు రూ.25 వేలు, ఉల్లిపాయ రూ.25 వేలు, నిమ్మకు రూ.35 వేలు సాయం అందించనున్నట్టు ప్రకటించారు. మామిడికి రూ.35 వేలు, కాఫీకి రూ.35 వేలు సాయం. పుచ్చకాయకు రూ.25 వేలు, నర్సరీకి రూ.25 వేలు, దానిమ్మకు రూ.35 వేలు, సపోటకు రూ.35 వేలు, డ్రాగన్ ఫ్రూట్‌కు రూ.35 వేలు, పామాయిల్ చెట్టుకు రూ.1500, సెరీకల్చర్‌కు రూ.25 వేలు, కొబ్బరి చెట్టుకు రూ.1500 సాయం ప్రకటించారు.

పశునష్టం జరిగిన వారినీ ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం వెల్లడించారు. ఒక్కో కోడికి రూ.100, పశువులకు రూ.50వేలు, ఎద్దులకు రూ.40వేలు. దూడలకు రూ.25వేలు, గొర్రెలకు రూ.7500 అందిస్తామన్నారు. షెడ్డు ధ్వంసమైతే రూ.5వేలు, ఎడ్ల బండ్లు కోల్పోయిన వారికి కొత్తవి అందిస్తామన్నారు. అలాగే, మత్స్యకారులనీ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఫిషింగ్ బోట్, నెట్ పాక్షికంగా దెబ్బతింటే రూ.9 వేలు, పూర్తిగా డ్యామేజ్ అయితే రూ.20 వేలు ఇస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన ప్రతి చేనేత కార్మికులకి రూ.25 వేలు ఇస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన 2 వీలర్స్ కి రూ.3 వేలు, ఆటోలకి రూ.10 వేలు ఇస్తాం, తోపుడు బళ్ళు ఎంత రేటు అయినా కొత్తవి కొనిస్తాం.

పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ.. ముంపుకు గురైన ప్రాంతాల్లో ప్రస్తుతం నివశిస్తున్న బాధితులకు మరియు కౌలుదారులకు ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో విశాఖ ఉక్కును ప్రైవేటీకరించకుండా చూస్తామన్నారు.


గతంలో తమ హయాంలోనే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన ఆర్థిక సహాయన్ని కేంద్రం నుండి తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈసారి కూడా కేంద్రంనుండి తగిన ఆర్థిక సహాయాన్ని పొందేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాలబాట పట్టించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు సాంకేతికంగా, లాజిస్టిక్, పరిపాలనపరంగా ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు ఉద్యోగులు కూడా సహకరించాల్సి ఉందన్నారు.

అమరావతిపై విమర్శలు చేస్తున్న తెలివైన మేధావులు చెన్నై, బెంగళూరు, ముంబై, హైదరాబాద్ సిటీలను మార్చేయమని చెప్పాలని ఎద్దేవా చేశారు. అమరావతిపై ఎందుకు విషం కక్కుతున్నారని ఆయన ప్రశ్నించారు? తిరుపతి, నెల్లూరు, కర్నూలు, రాజమహేంద్రవరంలకు వరదలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# 100 రోజుల ఎన్డీఏ పాలన...

# అభివృద్ధి, సంక్షేమాలు...

నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా 2024 జూన్ 12న ప్రమాణ స్వీకారంచేశారు. సెప్టెంబర్ 20నాటికి 100రోజుల పాలన పూర్తైంది. రాష్ట్ర ఖజానాను జగన్‌రెడ్డి దివాళా తీయించినా.. 100 రోజుల్లోనే 100కుపైగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారు. మొదటి వందరోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడంతప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు. మళ్లీ జగనే వచ్చివుంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. పింఛన్ రూ.3 వేలకే పరిమితమై ఉండేది. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారు.



## 100 రోజుల్లో సాధించిన విజయాలు

1. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి ప్రతినెలా 1నే ఇళ్లవద్ద రూ.4వేలు ఇవ్వడం మొదలైంది. తొలి మాసంలోనే బకా యిలు రూ.3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్‌ను 64లక్షల మంది కి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి.
2. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996నుండి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారు.
3. పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి పేదల పెన్నిధి అయ్యారు.
4. విజయవాడ వరద బాధితులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, 1 కేజీ చక్కెర, 1లీటర్ పామాయిల్, బిస్కెట్లు అందించింది. ఆదివాసి ప్రాంతా ల్లో జగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 టమోటాలు, 4 బంగాళాదుంపలు మాత్ర మే ఇచ్చి చేతులు దులుపుకుంది.
5. హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు.
6. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను రూ.5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచారు.
7. రాజధాని అమరావతికి రూ.15వేల కోట్లు సాధించారు.
8. పోలవరం నిర్మాణానికి రూ.12,500కోట్లు కేంద్రం అనుమతి పొందారు.
9. కర్నూలుజిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ.25వేల కోట్లు పెట్టుబడులు, 75వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించింది.
10. వాట్సాప్ సందేశానికి స్పందించిన మంత్రి నారా లోకేష్, 25మంది దివ్యాంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పులు చేసి ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు చొరవ చూపించారు.
11. డిప్యూటీ సీయం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారు. రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు.ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది.
12. ప్రజావేదిక, ప్రజాదర్బార్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ 50 వేలకు పైగా అర్జీల స్వీకరణ.
13. ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించారు. అదనంగా ప్రకాశం జిల్లాను చేర్చారు.
14. విశాఖ రైల్వే జోన్‌కు మడపర్లోవలో 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయింపు.
15. పంచాయతీలకు ఎన్డీయే ప్రభుత్వం రూ.1,452కోట్లు విడుదల చేసింది. జగన్ ప్రభుత్వం పంచాయతీలు, మున్సిపల్ నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లించింది.
16. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు ధాన్యం బకాయిలు రూ.1,674కోట్లు విడు దల చేసింది.
17. ఆరోగ్యశ్రీకి జగన్ రూ.1600 కోట్లు బకాయిలు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటివరకు రూ.700 కోట్లు బకాయిలు చెల్లించింది.
18. నీరు- చెట్టు బకాయిలు రూ.256 కోట్లు చెల్లింపు జరిగింది.
19. రాజధాని కౌలు రైతుల బకాయిలు రూ.400 కోట్లు చెల్లించారు.
20. పేదల గృహనిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు చెల్లింపు.
21. వరదల్లో పంటనష్టం ఎకరాకు రూ.2వేలనుండి రూ.10వేలకు పెంపు.
22. జగన్ రేషన్ బియ్యం మాత్రమే ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం బియ్యంతో పాటు పంచదార, గోదుమపిండి కూడా ఇవ్వడమైంది. మార్కెట్‌లో కందిపప్పు రూ.180 వుంటే దాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ.150కి తగ్గించారు. కొత్తగా మరో 4వేల రేషన్ షాపులను ప్రారంభించబోతున్నారు.
23. అక్రమ కేసుతో ఓ మహిళను వేధించిన ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేయడం రాష్ట్రంలో రికార్డ్.
24. ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సెప్టెంబర్ 19 నుంచి ఆన్‌లైన్ బుకింగ్. అందుబాటులోకి పోర్టల్, యాప్.
25. విషపూరిత మద్యంస్థానంలో నాణ్యమైన అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచడమైంది. మద్యంధరలు తగ్గుదలకు కృషిచేయడం జరుగుతోంది.
26. చేనేత వృత్తిదారులకు జీఎస్టీ ఎత్తివేత, గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు మంజూరు చేసింది.
27. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసింది.



గురజాల మాల్యాద్రి
చైర్మన్ -టీడీపీ నాలెడ్జ్ సెంటర్

28. నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ.15 వేల నుండి రూ.25 వేలకు పెంపు.
29. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించడమైంది.
30. ఉపాధి పథకంద్వారా 6.50కోట్ల పనిదినాలు పెంచడం వల్ల 54 లక్షల మందికి అదనంగా లబ్ధి.
31. సీఎం చంద్రబాబు పదిరోజులు విజయవాడలో బస్‌లోనే ఉండి వరద బాధితులకు సత్వర సహాయ చర్యలు చేపట్టారు. రెట్టింపు సహాయాన్ని అందించారు.
32. యుద్ధప్రాతిపదికన విజయవాడ వరద బాధితులకు టిఫిన్, భోజనాలు 10 రోజుల్లో 1.14 కోట్ల మందికి వాటర్ బాటిల్స్ 1.12 కోట్లు, పాల పాకెట్లు 35 లక్షలు, బిస్కెట్ పాకెట్స్ 46 లక్షలు, కోడిగుడ్లు 4 లక్షలు, కూరగాయలు 3,385 క్వింటాళ్లు అందించడమైంది.
33. అచ్చుతాపురం ఫార్మా ప్రమాద మృతులు 17మందికి ఒక్కొక్కరికి కోటి చొప్పున 17కోట్లు, తీవ్రంగా గాయపడ్డ 36మందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు, గాయపడ్డ 10మందికి ఒక్కొక్కరికి 25లక్షల ఆర్థిక సాయం అందించారు.
34. తుంగభద్రలో కొట్టుకుపోయిన గేటును వరద సమయంలోనే బిగించి రాయలసీమకు సాగు, తాగునీటికి రక్షణ కల్పించారు.
35. బుడమేరు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చడమైంది.
36. ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించిన 3 ఐరన్ బోట్లను తొలగించడమైంది.
37. బీపీసీఎల్ కంపెనీ ఏపీలో రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.
38. ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలపై జీవో విడుదల.
39. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా 1నే జీతాలు.
40. ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిదాతల పేర్లు.
41. అర్చకుల వేతనాలు రూ.10 వేల నుండి రూ.15 వేలకు పెంపు
42. గృహ నిర్మాణానికి రూ.4లక్షలు పెంపు, గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు పట్టా.
43. ఎంఎస్ఎంఈలకు పథుత్వ గ్యారంటీతో రూ.1000 కోట్ల రుణాలు
44. 77 వేల మంది సీబీఎస్ఈ విద్యార్థులకు స్టేట్ బోర్డులో పరీక్షలు రాసే వెసలుబాటు. ఆయాలు, వాచ్‌మెన్‌ల జీతాలు,ఇతర బకాయిలు రూ.89 కోట్లు విడుదల.
45. సౌదీ ఎడారిలో దుర్భర స్థితిలో ఉన్న మామిడి దుర్గ, జుబేద, జుబేర్, వీరేంద్రను స్వదేశానికి తీసుకొచ్చిన మంత్రి లోకేష్.
46. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయం.
47. రాష్ట్రంలో భారీ విస్తరణ ద్వారా 15వేల ఉద్యోగాల కల్పనకు హెచ్‌సీఎల్‌ను ఒప్పించిన నారా లోకేష్.
48. ఫాక్స్ కాన్‌ను ఒప్పించి ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్ల తయారీ.
49. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్‌ప్రాసెసింగ్, రెన్యూవబుల్ ఎనర్జీల లో పెట్టుబడులు పెట్టేందుకు టాటా గ్రూప్ సంసిద్ధత.
50. గత ప్రభుత్వం బకాయి పెట్టిన గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్‌లకు రూ.178.5 కోట్లు విడుదల.
51. అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కేశావత్ చరణ్ నాయక్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేత.
52. మదనపల్లె డిగ్రీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి 23 నెలలుగా బకాయిపడ్డ జీతాలు విడుదల.
53. రూ.5వేల కోట్ల సాయంతో సూర్యలంక, శ్రీశైలం, రాజమహేంద్రవరం, సంఘమేశ్వరంలలో పర్యాటకం అభివృద్ధికి కేంద్రం ముందడుగు.
54. జీవోఐఆర్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ పునరుద్ధరణ.
55. తిరుపతి సహా అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో సభ్యులుగా ఒక బ్రాహ్మణ వర్గానికి చోటు.

- (మిగతా వివరాలు 4లో)

చైతన్యరథం

# బీసీలకు పూర్వవైభవం

- సీఎం చంద్రబాబు సారథ్యంలో బీసీలకు పెద్దపీట
- సమగ్రాభివృద్ధికి సిద్ధమవుతున్న ప్రణాళికలు
- బకాయిలు చెల్లింపు, నిర్మాణాలకు నిధులు విడుదల
- ఈ ఏడాదే అందుబాటులోకి 4 రెసిడెన్షియల్ స్కూళ్లు
- బీసీ సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమగ్ర సమీక్ష
- రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత వెల్లడి
- వైసీపీ హయాంలో బీసీలను అణగదొక్కారని వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తున్నట్టు రాష్ట్ర బీసీ, చేనేత, జౌళిమంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో బీసీలు పూర్తిగా చితికి పోయారన్నారు. చంద్రబాబు రాకతో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు సచివాలయంలో మంగళవారం బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్‌పై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలపై ముఖ్యమంత్రి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు మంత్రి వెల్లడించారు. ఆ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ.. బీసీ సంక్షేమానికి సబంధించి గత ప్రభుత్వంలోవున్న రూ.110 కోట్ల డైట్ ఛార్జీల బకాయిలు, రూ.20.52 కోట్ల కాస్మొటిక్ ఛార్జీల బకాయిల విడుదల నిర్ణయించామన్నారు. వసతి గృహాల్లో సాధారణ మరమ్మతులకు రూ.10 కోట్లు విడుదల చేయాలని, వసతి గృహ విద్యార్థులకు వ్యక్తిగతంగా ఇస్తున్న ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు మరియు బెడ్డింగ్ మెటీరియల్ కోసం రూ.25 కోట్ల విడుదలకు నిర్ణయించామన్నారు. హాస్టల్‌లో డిజిటల్ కంటెంట్‌తో విద్యాప్రమాణాల పెంపుదలకు, శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయించినట్టు మంత్రి సవిత వెల్లడించారు. ప్రీ మెట్రిక్,పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా 133.78 కోట్లతోపాటు రాష్ట్రవాటాగా 89.18 కోట్లు విడుదలకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఎన్టీఆర్ విదేశీ విద్యాపథకం కింద నాణ్యమైన విదేశీ విద్యా సంస్థల్లో అత్యధిక విద్యార్థులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి చెప్పారు. అలాగే, ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పునరుద్ధరణ, చిత్తూరు, శ్రీకాకుళం, కర్నూలులో అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ భవనాల నిర్మాణానికి రూ.8కోట్లు విడుదల చేయనున్నట్టు చెప్పారు. మిగిలిన 23 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ల నిర్మాణానికి స్థలాలు గుర్తించి... నిర్మాణాలు చేపడతామని మంత్రి సవిత వెల్లడించారు. బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై నివేదిక కోరామన్నారు. చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నామని, బీసీ ప్రొటెక్షన్ యాక్టు రూపకల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల బలోపేతానికి రూ.10 కోట్లు విడుదల, 100మంది అభ్యర్థులతో ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు నిర్ణయించామన్నారు.

### బీసీల అభివృద్ధికి ప్రణాళికలు

బీసీ కార్పొరేషన్‌ను పునర్వవస్థీకరించి, బీసీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. కమ్యూనిటీల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని, బీసీ ఉప కులాలు ఎక్కడెక్కడ నివసిస్తున్నారు? వారి వృత్తులేంటి? వారి తలసరి ఆదాయమెంత? వంటి వివరాలకు సమగ్ర సర్వే నిర్వహించి, దాని ఆధారంగా ఆర్థిక పరిస్థితికి సమగ్ర కార్యాచరణ, ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడించారు. జాతీయ బీసీ కార్పొరేషన్ నుంచి ఏటా రూ.100 కోట్లు రాబట్టడానికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామని,బీసీవర్గాలనుంచి పారిశ్రామికవేత్తలు వచ్చేలా వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా.. ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను రూపొందిస్తామన్నారు. బీసీ-ఏలోవున్న అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ అనుసంధానంతో సీడ్ (స్కీమ్ ఫర్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డీనోటిఫైడ్ అండ్ సెమి నోమాడిక్ ట్రైబ్స్) అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తామని, బీసీల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచి పీఎం-విశ్వకర్మ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు..

కులాల వారీ తలసరి ఆదాయం ఆధారంగా బీపీఎల్ కుటుంబాలను గుర్తించి ఆర్థికాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామని మంత్రి సవిత వెల్లడించారు. మునుపటి టీడీపీ ప్రభుత్వంలో 68 కాపు భవనాలకు అనుమతులు మంజూరు చేయగా, వాటిలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన 2 భవనాలను పూర్తి చేయడానికి రూ.2.36 కోట్లు విడుదల చేయనున్నామన్నారు. మిగిలిన 66 కాపు భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.


### అందుబాటులోకి బీసీ గురుకులాలు..

రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి, ఆర్టీజీఎస్‌కు అనుసంధానించి నిరంతరం మానటరింగ్ చేస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్మాణంలోవున్న 4 రెసిడెన్షియల్ స్కూళ్ళు (గుండుమల, గుడిబండ, గోనెబావి, రొద్దం) పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరంలోనే వినియోగంలోకి తెస్తామన్నారు. ఇందుకోసం రూ.75 కోట్లు విడుదల చేస్తున్నామని మంత్రి సవిత వివరించారు. రాష్ట్రంలో 5చోట్ల ఫ్యాకల్టీ డెవలప్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, వీటిద్వారా విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధి కోర్సులు నేర్పిస్తామని మంత్రి సవిత వివరించారు.

# 100 రోజుల ఎన్డీఏ పాలన... అభివృద్ధి, సంక్షేమాలు...

(3వ పేజీ తరువాయి)

56. ధూప దీప నైవేద్యాలకు రూ.50వేలలోపు వార్షిక ఆదాయం ఉన్న దేవాలయాలకు సాయం రూ.5వేల నుండి 10వేలకు పెంపు.రూ.50 వేలకు పైనున్న దేవాలయాలకు రూ.10వేల నుండి 15వేలకు పెంపు.
57. వరదల్లో మృతుల కుటుంబాల ఒక్కొక్కరికి రూ.5 లక్షల పరిహారం.
58. 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.
59. రూ.2,800 కోట్ల పెట్టుబడులతో గోద్రేజ్ కంపెనీ రాష్ట్రానికి రాక.



60. జిల్లా కేంద్రాలు,కార్పొరేషన్లలో 100మహిళా వసతి గృహాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం.
61. తెలంగాణ నుంచి రూ.2,50 కోట్లు బకాయిలు రాబట్టడమైంది.
62. మహిళల ఉచిత ప్రయాణం నిమిత్తం 1489 కొత్త బస్సుల కొనుగోలు.
63. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కింద రూ.2 వేల కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం.
64. భోగాపురం ఎయిర్ పోర్టును సీఎం, కేంద్ర మంత్రి సందర్శన.
65. యూట్యూబ్, గూగుల్, మహీంద్ర వంటి ప్రముఖ కంపెనీలతో భేటీలు.
66. టీటీడీ లడ్డూల నాణ్యత పెంపు.
67. ముచ్చుమర్రి గ్యాంగ్ రేప్ నేరస్థులపై కఠిన చర్యలు.
68. కౌలు రైతులకు కోఆపరేటివ్ బ్యాంకు రుణాలు.
69. మైనార్టీ విద్యార్థులకు టెట్‌లో ఉచిత శిక్షణకోసం 19కేంద్రాల ఏర్పాటు.
70. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరణ.
71. మదనపల్లి భూకబ్జాలపై పబ్లిక్ హియరింగ్ సదస్సులు.
72. భోగాపురం, విశాఖ భూకబ్జాలపై పబ్లిక్ హియరింగ్.
73. తెలుగుదేశం కేంద్రకార్యాలయంలో మంత్రులు, పార్టీ నాయకులు, రాష్ట్రపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌యాదవ్ తదితరులు అర్జీల స్వీకరణ.
74. సీఎం పర్యటనలకు పరదాలు లేవు, ట్రాఫిక్ అంతరాయాలు లేవు, చెట్ల నరికివేతలు లేవు.
75. గత ప్రభుత్వ దోపిడీలపై 7 శ్వేతపత్రాలు విడుదల. మైనింగ్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సస్పెన్షన్లు.
76. విభజన సమస్యలపై ఏపీ, టీఎస్ ముఖ్యమంత్రుల భేటీ.
77. రాజధాని రైతులకు కౌలు ఐదేళ్ల పొడిగింపు.
78. ఇల్లు లేదని గోడుచెప్పుకున్న రాములునాయక్‌కు ఇల్లు కేటాయింపు.
79. రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు.
80. స్కాన్ చేస్తే భూమి సరిహద్దులు, లొకేషన్ వచ్చేలా క్యూ ఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు.
81. భూముల రీ సర్వే నిలిపివేత.
82. గంజాయి,డ్రగ్స్ నియంత్రణకు ఐదుగురు మంత్రులతోకమిటీ ఏర్పాటు.
83. శ్రీశైలంలో జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి. 20ఏళ్ల తరువాత జూలైలో నిండిన శ్రీశైలం రిజర్వాయర్.
84. జలకళతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లు.
85. అరుద్రకు ఆర్థిక సహాయం అందజేత.
86. అమరావతి రింగ్ రోడ్డు, రైల్వే లైన్‌కు కేంద్రం ఆమోదం.
87. విశాఖ స్టీల్‌ను సందర్శించిన కేంద్రమంత్రి కుమారస్వామి. ప్రైవేటీకరణ చేయబోమని హామీ.
88. ఇళ్ల నిర్మాణాలకు రూ.4లక్షలకు పెంపు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లుకు పెంపు.
89. రూ.250 కోట్లతో ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ మేనేజ్‌మెంట్ స్కూల్.
90. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బీసీ ఉన్నతాధికారి పి కృష్ణయ్య నియామకం.
91. యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బంగారు పాళెంలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు.
92. ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలు రూ.32కోట్లు విడుదల.
93. పోలవరం ఎడమగట్టు ప్రధాన కాల్వ విశాఖ వరకు ఉత్తరాంధ్ర సాగు, తాగు జలాలకు రూ.959 కోట్లు కేటాయింపులు, పాలనామోదం.
94. నెల్లూరు జిల్లా దామవరం విమానాశ్రయ ల్యాండ్ ఎక్విజిషన్‌కు రూ.96కోట్లు అమోదం.
95. విద్యుత్ కోతలు లేవు. విద్యుత్ ఛార్జీల బాదుడు లేదు.
96. నూజివీడు ట్రిపుల్ ఐటీలో కలుషిత ఆహార ఘటనకు కారణమైన ఫుడ్ కాంట్రాక్టర్ల తొలగింపు.
97. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులకు రూ.290 కోట్లు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల.
98. ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిప్రదాతల పేర్లు:
జగనన్న విద్యాకానుకకు - సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర
జగనన్న గోరుముద్దకు.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం
జగనన్న ఆణిముత్యాలుకు.. అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం
99. విజయవాడలో హెల్త్ యూనివర్సిటీకి డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా పునరుద్ధరణ
100. అయిదేళ్లలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ, 7.5లక్షల మందికి ఉపాధిలక్ష్యాలుగా సీయం చంద్రబాబు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడుల సమావేశంలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ..!

## అక్టోబర్ 1నుంచి నూతన మద్య విధానం అమలు

- క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించుకున్నాం
- 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం
- గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు
- నూతన మద్యం పాలసీపై కేబినెట్ సబ్‌కమిటీ వెల్లడి
- ఎక్సైజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించిన వైసీపీ
- నాసిరకాలతో ప్రజారోగ్యాన్ని దెబ్బతీశారు
- మద్య నిషేధానికి మాటిచ్చి.. దోపిడీ సాగించారు
- జె బ్రాండ్లతో వేలకోట్లు గత పాలకుల జేబుల్లోకి..
- మల్టీ నేషనల్ కంపెనీలు వెనక్కి పోయాయని వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందించేలా కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందుతుందని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా మద్య విధానాన్ని భ్రష్టుపట్టించారు. ఎక్సైజ్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారు. సెబ్ పేరుతో వ్యవస్థను విధ్వంసం చేశారు. 70శాతం ఉద్యోగులను అక్రమ మద్య విధానం అమలుకు ఉపయోగించుకున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల పేరిట మల్టీ నేషనల్ కంపెనీల బ్రాండ్లు లేకుండా చేసి, సొంత జె బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. 2019 ఎన్నికల్లో మద్యపాన నిషేధమంటూ మాయమాటలు చెప్పారు. తర్వాత దశల వారీగా మద్య నియంత్రణంటూ మోసం చేశారు. సామాన్యుడు అప్పులు తెచ్చి, పుస్తెలు అమ్మి మందు తాగే దుస్థితి తెచ్చారు. దీంతో మద్యం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం వారి జేబుల్లోకి వెళ్లింది. డిప్యుటేషన్ మీద అర్హతలేని వ్యక్తిని తీసుకొచ్చి వ్యవస్థను భ్రష్టుపట్టించారు. వారి విధానంతో మల్టీ నేషనల్ కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి. నాసిరకం మద్యం తాగి చాలామంది అనారోగ్యంపాలై మృత్యువాత పడ్డారు. కిడ్నీ సమస్యలు, పెరాలసిస్‌వంటి సమస్యలతో మంచానపడ్డారు. డిస్టలరీస్ వ్యవస్థను కూడా వారి చేతుల్లోకి తీసుకున్నారు. గత ఐదేళ్లలో వారి అక్రమ మద్య విధానంపై ఎన్నో పోరాటాలు చేశాం. దాదాపు రూ.19 వేల కోట్ల నిధులు దారి మళ్లించారు. చాలామంది నాటుసారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతన మద్య విధానంపై సీఎం ఆదేశాలతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో విచారణ చేసి బెస్ట్ పాలసీలపై అధ్యయనం చేసింది. అప్పట్లో 1994లో అమలు చేసిన విధానం దేశానికే ఆదర్శంగా నిలిచింది. దానిని ఆదర్శంగా తీసుకుని 6 రాష్ట్రాల్లో నూతన పాలసీపై అధ్యయనం చేశాం. అక్కడి ప్రభుత్వ, ప్రైవేట్ మద్యం షాపులు, ప్రభుత్వ ప్రైవేట్ కలిపి నడుపుతున్న మద్యం షాపుల విధానాలను అధ్యయనం చేశాం.

సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం అందించేలా ప్రపోజల్స్‌ను బుధవారం కేబినెట్ ముందుంచుతాం. డ్రగ్స్ వంటివాటిని నియంత్రించేలా, మత్తుకు బానిసలైనవారిని రక్షించేలా కొన్ని చర్యలకు నిధులు కేటాయించనున్నారు. 5-6 పరీక్షలు నిర్వహించిన తర్వాతే మద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్తీ మద్యం విక్రయాలను నిలిపివేశాం. గత ప్రభుత్వ పాలసీపై జరుగుతున్న విచారణలో ఎంతటివారున్నా వదిలే ప్రసక్తి లేదు. గత ప్రభుత్వంలో డిస్టలరీస్‌ను కూడా కబ్జా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికులకు 10 రిజర్వేషన్లు కల్పించి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుంది. గత ప్రభుత్వ మద్యం పాలసీ ఈ సెప్టెంబర్‌తో పూర్తవుతుంది. రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ అలాగే జిల్లాస్థాయి కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది' అని వివరించారు.


రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'క్షేత్రస్థాయిలో వివిధ సంఘాల ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. మాకున్న అవగాహనతో కొత్త మద్యం పాలసీ రూపాకల్పనలో సహకరించాం. దీనికిముందు మంత్రివర్గ ఉపసంఘం ముఖ్యమంత్రితో సమావేశమై చర్చించడం జరిగింది. రేపు కేబినెట్ ముందు నూతన లిక్కర్ పాలసీ ప్రపోజల్స్‌ను పెడతాం. గత ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీతో జేబులు నింపుకోవడానికి ప్రయత్నించింది. విచిత్రంగా ఇష్టం వచ్చిన విధంగా ధరలు పెంచుకుంటూ పోయారు. గత ప్రభుత్వంలో మద్యం రేట్ల విషయంలో ఒకేరోజు జీవో నెంబర్ 128, జీవో నెంబర్ 129 పేర్లతో రెండు జీవోలు జారీ చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కొత్తగా తీసుకొస్తున్న మద్యం విధానంవల్ల మార్పు కనిపిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను జాగ్రత్తగా స్టడీ చేశాం. ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తాం. డి-అడిక్షన్ సెంటర్లు, కౌన్సిలింగ్ సెంటర్లకు నిధులు కేటాయిస్తాం. నూతన మద్య విధానంతో రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు కల్పన జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. సర్వీస్ ఇండస్ట్రీ, టూరిజం డిపార్ట్‌మెంట్‌ను బలోపేతం చేసేలా నూతన పాలసీ ఉంటుంది. వినియోగదారునికి వెసులబాటు కల్పిస్తూ క్వాలిటీ మద్యం అందించడం జరుగుతుంది. ప్రీమియం అవుట్ లెట్స్ పెట్టడం జరుగుతుంది. టాక్స్ స్ట్రక్చర్‌ను సులభతరం చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది' అని వివరించారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. 'గత ఐదేళ్లలో మద్యం ద్వారా వచ్చిన ఆదాయంతో గత పాలకులు వారి జేబులు నింపుకున్నారు. నాసిరకం మందుతో మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. వారి స్వలాభం కోసం వేలాది అక్కచెల్లెమ్మల పుస్తెలతాడులు తెంపారు. 2014-2019లో రాష్ట్రంలో 36 వేల కిడ్నీ, కాలేయ సంబంధిత అనారోగ్య సమస్యలు నమోదైతే.. 2019-2024లో రాష్ట్రంలో 56 వేలకు పైగా కిడ్నీ, కాలేయ సంబంధిత అనారోగ్య సమస్యలు నమోదయ్యాయి. కూటమి ప్రభుత్వంలో నూతన లిక్కర్ పాలసీతో ఆరోగ్యానికి భద్రత కల్పించాలి. నాణ్యమైన మద్యం సరసమైన ధరలకే అందించడం జరుగుతుంది. ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ పేరుతో రూ.13 వేల కోట్లు అప్పు తెచ్చారు. వారి జేబులను నింపుకోవడం కోసం మందు బాబులు విషయంలో కూడా దోచేశారు. ఈ భారం కూడా ప్రస్తుత ప్రభుత్వంపై పడింది. నాణ్యమైన మద్యం, ప్రజల ఆరోగ్యం, పక్క రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పన జరిగింది. ఎన్సీఆర్బీ డేటా ప్రకారం నకిలీ మద్యం ద్వారా వచ్చే సమస్యలతో 2019లో ఆత్మహత్యలు 100శాతం పెరిగాయి. ఇవి ఆత్మహత్యలు కాదు గత ప్రభుత్వ హత్యలు. ఈ మద్య విధానాన్ని రూపొందించిన గత పాలకులపై చర్యలు తీసుకోవాలి. ఈ పరిస్థితులను చక్కదిద్దుతూ దేశంలోని బెస్ట్ పాలసీని ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం' అన్నారు.

రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై సాధికారిత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో నూతన మద్యం పాలసీపై సబ్ కమిటీ ఏర్పాటైంది. ఆయా శాఖల అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలతో ఆరు రాష్ట్రాల్లో పర్యటించాం. ప్రజలు నాణ్యమైన మద్యాన్ని కోరుకుంటున్నారు. సెర్ప్ లెక్కల ప్రకారం గత ఐదేళ్లలో నాసిరకం మందు విక్రయాల ద్వారా ఎంతోమంది అనారోగ్యం పాలై చనిపోయారు. దీంతో వితంతు, ఒంటరి పెన్షన్లు పెరిగాయి. అందుకే రాష్ట్రంలో బెస్ట్ పాలసీని అమలు చేయబోతున్నాం. మల్టీ నేషనల్ కంపెనీలు కూడా తక్కువ ధరకే మద్యం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అన్నారు.

## మీకు దేవుడు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఇవ్వాలి

**- ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): దేశానికి మరింత సేవ చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీకి భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని, దీర్ఘాయుష్షును ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ దార్శనిక నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతూనే ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

## విజయాల పరంపర కొనసాగాలి

**- ప్రధాని మోదీకి మంత్రి లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం గొప్ప పురోగతిని సాధిస్తోందన్నారు. ప్రపంచ వేదికపై అగ్రగామిగా ఎదుగుతోంది.దేశ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తున్న ప్రధాని మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో విజయాల పరంపరను ఇలాగేకొనసాగించాలని కోరుకుంటున్నానన్నారు.

### జెత్వానీ కేసులో ఎవరినీ బలి చేయలేదు..

## బాధిత మహిళకు న్యాయం చేస్తున్నాం

- హోం మంత్రి అనిత స్పష్టీకరణ
- ముంబై సినీ నటి కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టం
- చట్టప్రకారమే దర్యాప్తు, ఆధారాలతోనే ఐపీఎస్‌ల సస్పెన్షన్
- కుట్ర ప్రకారమే ప్రకాశం బ్యారేజీపైకి బోట్లు



అమరావతి(చైతన్యరథం): ముంబై నటి జెత్వానీ కేసులో ప్రభుత్వం ఎవరినీ బలిచేయలేదని, బాధిత మహిళకు న్యాయం చేస్తోందని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. చట్ట ప్రకారమే దర్యాప్తు వేగంగా జరుగుతుందని, లోతైన దర్యాప్తులో తేలిన ఆధారాలు పరిశీలించాకే ముగ్గురు ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టబోమన్నారు. గత ప్రభుత్వ పైశాచికత్వం వల్ల బలైన అమాయకులు లెక్కలేనంత మంది ఉన్నారన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద పడవల తొలగింపు పనులను హోం మంత్రి అనిత పరిశీలించారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి బోట్ల తొలగింపు పనులను పరిశీలించిన అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. వైసీపీ నేతలు కుట్రలు పన్ని బోట్లను ప్రకాశం బ్యారేజ్‌పైకి వదిలారన్నారు. ఎగువ నుంచి వచ్చిన 11.4లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వల్ల బరువైన పడవలు మరింత బలంగా, వేగంగా వచ్చి ఢీకొని 17 టన్నుల బరువున్న బ్యారేజ్ కౌంటర్ వెయిట్‌లు ధ్వంసమయ్యాయన్నారు. అవే బోట్లు బ్యారేజీ పిల్లర్లకు, గేట్లకు గుద్దుకుని ఉంటే జరిగే ప్రమాదాన్ని ఊహించగలమా అని ఆమె ప్రశ్నించారు. విజయవాడ ప్రజలు, ఎన్డీయే ప్రభుత్వం చేసుకున్న అదృష్టం వల్లే మరింత ప్రమాదం జరగకుండా అక్కడితో ఆగిపోయిందన్నారు. విశ్లేషకుల పేరుతో కొందరు సోషల్ మీడియా ద్వారా అర్థం లేని అనాలసిస్‌లు చేయడం తగదని, ప్రజల భద్రత పట్ల బాధ్యతతో మాట్లాడాలని హితవు పలికారు. ఉద్దేశపూర్వకంగా చేసినవి కాకపోతే 50 టన్నుల బరువున్న పడవలు ఎలా బ్యారేజ్ వద్దకు కొట్టుకుని వచ్చాయో విశ్లేషించుకోవాలన్నారు. ఎగువన 200పడవలు ఉంటే ఈ పడవలే ఎందుకు కొట్టుకు వచ్చాయో చెప్పాలన్నారు. టీవీల ముందు కూర్చుని నిర్లక్ష్యంగా మాట్లాడడం సరికాదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

చైతన్యరథం

# వరదల్లో సర్వం కోల్పోయాం, ఆదుకోండి

- అక్రమ కేసులతో వైసీపీ నేతలు వేధిస్తున్నారు, న్యాయం చేయండి
- 31వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాల వెల్లువ
- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి భరోసా



అమరావతి(చైతన్యరథం): ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి, మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. 31వ రోజు "ప్రజాదర్బార్" లో ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించిన మంత్రి.. వారి నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన వినతులు

ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లు పూర్తిగా నీటమునిగాయని, ఇంట్లోని వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసమయ్యాయని ఉండవల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాస్, ఏ.సుబ్రహ్మణ్యం, ఎన్.వెంకట్రావు, సైదులు.. మంత్రి లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం అందించడంతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతుల కోసం విజయవాడలో మాదిరిగా గుంటూరు జిల్లాలోనూ ఉచిత సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగి న చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆభరణాల తయారీ కోసం తాము ఇచ్చిన 630 గ్రాముల బంగారాన్ని మంగళగిరిలో పనిచేసే పశ్చిమ బెంగాల్‌కు చెందిన గోబెడ్ అనే వ్యక్తి అపహరించాడని, బంగారంతో పశ్చిమ బెంగాల్‌కు పారిపోయిన అతడిని అరెస్ట్ చేసి తమ బంగారాన్ని అప్పగించేలా తగిన చర్య లు తీసుకుని మంగళగిరికి చెందిన భువనగిరి బి.రవి కుమార్, పి.కిరణ్, జి.నాగసాయి విజ్ఞప్తి చేశారు. పరిశీ లించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

దివ్యాంగురాలైన తాను అనారోగ్యంతో బాధపడుతు న్నానని, ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన వనమా అమ్ములు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన సాయం అందిస్తా మని మంత్రి హామీ ఇచ్చారు.

మంగళగిరి ఆటోనగర్‌లో తమ కుటుంబానికి చెందిన 5 సెంట్ల స్థలాన్ని పఠాన్ అలీ బాష, పఠాన్ అశోక్ అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మసీద్ దరియాబి కన్నీటిపర్యంతమయ్యారు. కుమార్తె వివాహం కోసం తమ స్థలం రిజిస్ట్రేషన్ పత్రా లను అప్పటి ఆటోనగర్ ప్రెసిడెంట్ అలీ బాష వద్ద తనఖా పెట్టి లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాం. అనంతరం అప్పు చెల్లించి తమ పత్రాలను తిరిగివ్వా లని కోరాం. ఫోర్జరీ సంతకాలతో తమ స్థలాన్ని ఇత రులకు విక్రయించి అలీ బాష, పఠాన్ అశోక్ అన్యా యం చేశారు. దోషులను శిక్షించి తమ స్థలాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.17లక్షలను తిరిగి చెల్లించకుండా.. వైసీపీ నేత దేవినేని అవినాష్ అండతో బెదిరిస్తున్నారని ఉండవల్లికి చెందిన కూనపురెడ్డి రమేష్ ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన టీవీ సుబ్బా రెడ్డి తన వద్ద రూ.17లక్షలు అప్పుగా తీసుకున్నారని, దేవినేని అవినాష్ అనుచరులతో కలిసి తనవద్ద ఉన్న ప్రామిసరి నోట్లను, చెక్కులను బలవంతంగా లాక్కు న్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్ప టికీ ఫలితం లేదన్నారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

మంగళగిరి ఇస్లాంపేటలో నివాసముండే తమకు సొంత ఇంటి స్థలం ఉందని, శాశ్వత ఇల్లు నిర్మించుకు నేందుకు తగిన ఆర్థికసాయం చేయాలని షేక్ అన్వర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి హామీ ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ ఇల్లు నీటమునిగిందని,ఇంట్లోని సామాగ్రి మొత్తం వరదల్లో కొట్టుకుపోయిందని, తగిన పరిహారం అం దించి ఆదుకోవాలని వి.వరలక్ష్మి కన్నీటిపర్యంతమయ్యా రు. పరిశీలించి తగిన పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం దేచర్లకు చెందిన వెలగాల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు శాశ్వత గృహం మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడకు చెందిన పైడ వాణి విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపు రానికి చెందిన రాయవరపు మాలకొండయ్య.. మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తాను అప్పుచేసి బైపాస్ సర్జరీ చేయించుకున్నానని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయడంతో పాటు మిని మమ్ టైం స్కేల్ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (కాంట్రాక్ట్) ప్రతి నిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

నాలుగేళ్లుగా వైకాపా నాయకులు, కౌన్సిలర్లు కంపా అరుణ్, బత్తుల అనిల్ అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది లకు గురిచేస్తున్నారని బాపట్ల జిల్లా చీరాలకు చెందిన వల్లెపు బాల అంకమ్మరావు ఫిర్యాదు చేశారు. తనపై హత్యాయత్నం కూడా జరిగిందని, గతేడాది తన ఇంట్లో చోరీ జరిగిందని కేసు పెట్టినా పోలీసులు పట్టించు కోలేదని కన్నీటిపర్యంతమయ్యారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.












## ◆ వరద బాధితుల కోసం పలువురు దాతల విరాళాలు
## ◆ సీఎం చంద్రబాబును కలిసి పలువురు చెక్కులు అందజేత

చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రైతులు, సినీ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలందించి దాతృత్వం చాటుకుంటున్నారు. సీఎం చంద్రబాబును మంగళవారం వెలగపూడి సచివాలయంలో కలిసి పలువురు విరాళాలు అందించారు. వీరికి సీఎం కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.


హిందూజా గ్రూపు సంస్థ ప్రతినిధులు అర్వీఆర్ చౌదరి, కె వేణుగోపాల్‌లు హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ ద్వారా రూ.2.50 కోట్లు, అశోక్ లేల్యాండ్ ద్వారా రూ.2.50 కోట్లు చొప్పున రూ.5 కోట్లు సాయం ముఖ్యమంత్రి సహాయనిధికి అందించారు. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ తరఫున విక్రమ్ ఆదిత్య గౌరినేని, గల్లా అరుణకుమారిలు రూ.2 కోట్లు సాయం అందించారు. అశ్విని ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సీ సెల్వమ్ ఆనంద్ రూ. కోటి, ఎస్ఎంఎస్ ఫార్మా లిమిటెడ్ తరఫున రమేష్‌బాబు పొట్లూరి రూ. కోటి, శ్రీరామ్ సేవాసంకల్ప ఫౌండేషన్ తరఫున శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ఎండీ వైఎస్ చక్రవర్తి రూ.కోటి, ఆస్ట్రో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున సుమన్ సిన్హా రూ.కోటి, కేసీపీ లిమిటెడ్ తరఫున వెలగపూడి కవితా దత్ రూ.కోటి, సిద్ధార్థ దగ, విన్స్ బయో లిమిటెడ్ రూ.51 లక్షలు, బి శ్రీనివాస్, ఎండి, గోవింద్.. పట్టాభి అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు, సంగం మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ నుంచి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ రూ.50 లక్షలు, జీఆర్ తంగమాలిగై, జీఆర్టీ జ్యూయలరీస్ రూ.25 లక్షలు, బీటెక్ రవి, పులివెందుల ప్రజలు రూ.10 లక్షలు, పి నరేంద్రబాబు, డీపీఎస్ మేనేజ్మెంట్ రూ.5 లక్షలు, సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు రూ.5 లక్షలు విరాళం అందించారు. ప్రిన్సిపల్ చైతన్య జూనియర్ కాలేజీ, లిమిటెడ్ రూ.5 లక్షలు, డెల్టా స్టీల్ స్ట్రక్చర్స్ రూ.5 లక్షలు, స్టార్క్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు, ఎన్ వెంకటేశ్వరరావు రూ.5 లక్షలు, డాక్టర్ సౌజన్య రూ.5 లక్షలు, విజయవాడ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రూ.4.05 లక్షలు, ఎన్ మోహన్‌దాస్, ఒంగోలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రూ.3.4 లక్షలు, అత్ర వెల్ఫేర్ సొసైటీ రూ.3 లక్షలు, మార్పు ట్రస్ట్ రూ.3 లక్షలు, కడియాల బాబురావు రూ.3 లక్షలు, సీహెచ్ శేషగిరి రూ.3 లక్షలు, సినీనటి అనన్య నాగళ్ల రూ.2.5 లక్షల విరాళం అందించారు. పి.దస్తగిరి రెడ్డి రూ.2.5 లక్షలు, దివకోలు అశోక్ రూ.2 లక్షలు, పి.విష్ణువర్ధన్ రెడ్డి రూ.2 లక్షలు, టి.ఉచ్చిరప్ప రూ.లక్షా 16 వేలు, ఎం.కోటేశ్వరరావు, కస్తూరిబాయి రూ.లక్ష, కెబి రావు, బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రూ.లక్ష, డి.మధుసూదన్ రావు రూ.లక్ష, గోకనకొండ శరత్‌బాబు రూ.లక్ష, జె.శ్రీరామ్ మూర్తి, టీడీపీ నేత రూ.లక్ష, కె.చైతన్యకృష్ణ రూ.లక్ష, ప్రొఫెసర్ కోటేశ్వరరావు రూ.లక్ష, టి.కోటేశ్వరరావు, బి.నాగ ప్రసూన రూ.లక్ష ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించారు. వీరంకి రంగారావు రూ.లక్ష, ఎమ్.గోపాల్ రావు రూ.లక్ష, వి.రంగారావు రూ.లక్ష, నారాయణరెడ్డి రూ.లక్ష, సీఎస్.నారాయణ రెడ్డి రూ.లక్ష, పి.రమేష్ రూ.లక్ష, దాసరి ప్రభాకర్, ఎస్‌డబ్ల్యూఆర్ఈఎఫ్ రూ.లక్ష, దుగ్గినేని ఉమా రూ.లక్ష, పి.రమా, వావిలాల సంస్థ రూ.లక్ష, ఎ.మాధవి రూ.లక్ష, సాయి నాగరాజు రూ.50 వేలు, పి.రమేష్ రూ.50 వేలు, సీహెచ్. పరమేశ్వరరెడ్డి, ఏపీ సీనియర్ సిటిజెన్స్ సమాఖ్య రూ.50వేలు, ది జాంపేట దేవాంగ సంక్షేమ సంఘం రూ.34 వేలు, ఎస్.రాహుల్ రూ.20 వేలు, డాక్టర్ సునీతా రెడ్డి, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు రూ.10 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు.



హిందూజా గ్రూపు సంస్థ నుంచి రూ.5 కోట్లు



అమరరాజ సంస్థ నుంచి రూ.2 కోట్లు


కేసీపీ లిమిటెడ్ చెన్నైకి చెందిన వెలగపూడి కవితాదత్ రూ. కోటి


శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ సీఈఓ వై.ఎస్. చక్రవర్తి రూ. కోటి


వెల్‌కం ఫిషరీస్ సంస్థకు చెందిన ఆనంద్ రూ.కోటి


ఎస్ ఎం ఎస్ ఫార్మా రమేష్ రూ. కోటి



విన్స్ బయోలిమిటెడ్ నుంచి సిద్ధార్థ దగ రూ.51లక్షలు


బి.శ్రీనివాస్ ఎండీ, గోవింద్..పట్టాభి ఆగ్రోఫుడ్స్ రూ.50లక్షలు


సంగం మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ నుంచి అందజేస్తున్న ధూళిపాళనరేంద్ర రూ.50లక్షలు


బీటెక్ రవి రూ.10 లక్షలు


సీనియర్ పాత్రికేయులు అంకబాబు రూ.5లక్షల


డాక్టర్ వై.ఎస్.సునీత దంపతులు రూ.10 లక్షలు


ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు రూ.4లక్షల


సినీ నటి అనన్య నాగళ్ల రూ.2.50 లక్షలు

చైతన్యరథం

# వరద బాధితులకు ఆపన్నహస్తం

## మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి మంగళవారం పలువురు విరాళాలు అందజేశారు.

ఎస్వీ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ సీహెచ్.అప్పారావు, రిజిస్ట్రార్ ఎమ్.భూపతి నాయుడు నేతృత్వంలో బోధన, బోధనేతర సిబ్బంది, ఉపాధ్యాయ, శాశ్వత ఉద్యోగులు, టైం స్కేల్ ఉద్యోగులు, ఎన్ఎమ్ఆర్ ఉద్యోగులు, టీచింగ్ అసిస్టెంట్స్, పెన్షనర్లు కలిపి రూ.47,46,380 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు పాల్గొన్నారు.

ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో విజయవాడ ముంపు ప్రాంతాల్లో 2వేల మందికి అవసరమైన నిత్యావసర వస్తువులు, బట్టలు పంపిణీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రూ.5 లక్షల విరాళం అందజేశారు.

అమలాపురానికి చెందిన చెరుకూరి రామచంద్రరావు రూ.5 లక్షల విరాళం అందజేశారు.

విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల ఆధ్వర్యంలో తెలుగు టెలివిజన్ డిజిటల్, ఓటీటీ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రతినిధులు రూ.5 లక్షలు అందజేశారు.

హైదరాబాద్ కు చెందిన సునీత డిజైనర్ బొటిక్ నిర్వాహకురాలు ఎమ్.సునీత రూ.2,35,000 విరాళం అందజేశారు.

గుంటూరుకు చెందిన శ్రీరంగ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు జి.రామస్వామి రూ.1,11,111 విరాళం అందజేశారు.

హైదరాబాద్‌కు చెందిన పొట్లూరి సాయి నాగార్జున రూ.50 వేలు విరాళం అందజేశారు.

విజయవాడ నిడమానూరుకు చెందిన లాల్ బీ రూ.55,555 విరాళం అందజేశారు.

గన్నవరం నియోజకవర్గానికి చెందిన తమ్మిన సత్యనారాయణ ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి రూ.10,116 అందజేశారు.

మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన వలివేటి విజయలక్ష్మి రూ.5 వేలు అందజేశారు.

కాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వారందరికీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.














# ఏడుకొండల స్వామితో పెట్టుకోవద్దు

## - జగన్‌కు మంత్రి లోకేష్ హెచ్చరిక

అమరావతి(చైతన్యరథం): ఫేకు వార్తల జగన్.. ఏడుకొండల స్వామితో పెట్టుకోవద్దని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. నువ్వు మారవు. నీ ఫేకు మూకలు మారవు. ఫేక్ జగన్, ఫేక్ చేసీ చేసీ 151 స్థానాల నుండి 11కు పడిపోయావు. విజయవాడలోని మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన పుట్టిన రోజు వేడుకలను తిరుమలలో జరిగినట్లు ఫేక్ ప్రచారం చేస్తావు. శ్రీవారితో పెట్టుకోవద్దు. ఏడు కొండలపై నీ విష రాజకీయాలు వాడొద్దు. ఇదే తీరు కొనసాగితే నీకు ఒక్క సీటు కూడా రాకుండా పోతావ్ అంటూ ఎక్స్ వేదికగా జగన్‌కు మంత్రి లోకేష్ హితవు పలికారు. మంత్రి సంధ్యారాణి తన బంధువులతో పాటు కొందరు మీడియా వారిని తీసుకొని తిరుమల వెళ్లారని, అక్కడ ఓ అతిథి గృహంలో డ్యాన్సులు చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైసీపీ మూకలు ప్రచారం చేశాయి. తిరుమల పవిత్రతను కాపాడుతాం అని చెప్పే ప్రభుత్వం ఏం చేస్తోంది అంటూ విమర్శించాయి. అయితే, అది తప్పుడు వీడియో అని, తన ఇంట్లో మనవరాలి బర్త్ డే వేడుకల వీడియోలను, తిరుమలలో జరిగినట్లు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి సంధ్యారాణి వివరించారు.

చైతన్యరథం

# వైసీపీకి ఓటు వేయలేదని మహిళపై అత్యాచారం

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌కు న్యాయం కోసం వచ్చిన మహిళ
- ఆస్తులు కొట్టేసి కన్నతల్లికి కూడుపెట్టని కొడుకులు
- టీడీపీ నేతలకు వినతులు ఇచ్చేందుకు పోటెత్తిన జనం
- ఫోర్జరీ పత్రాలతో భూమి కాజేసేందుకు యత్నం
- గెస్ట్ లెక్చరర్లకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలి



అమరావతి (చైతన్యరథం): కడుపున పుట్టిన కొడుకులే కనికరం లేని కాలాంతకులుగా మారారని, తనకు అన్నం పెట్టడం లేదని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు గ్రామానికి చెందిన ముక్కపాటి రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరు మీద ఉన్న పొలాన్ని ఫోర్జరీ సంతకాలతో కాజేసి తననే కొట్టడానికి వస్తున్నారని, అన్న క్యాంటీన్‌లో అన్నం తిని బతుకుతున్న తనకు న్యాయం చేయాలని టీడీపీ నాయకులను వేడుకున్నారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని, ఎన్నోసార్లు కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్‌లు ఆమె నుండి అర్జీని స్వీకరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులు, నాయకులకు ఫోన్లు చేసి అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.

టీడీపీకి ఓటు వేశామన్న కక్షతో ఎస్సీనైన తనపై అత్యాచారం చేసి చంపాలని చూశారని. ఆ ఘటనలో తనకు కాలు, చేయి విరిగాయని నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం తూర్పు పోలినేనిపాలెం గ్రామానికి చెందిన దాసరి మాధవి వాపోయారు. తాను బహిర్భూమికి వెళ్లగా అనుమోలు వెంకటేశ్వర్లు, అనుమోలు లక్ష్మీనరసింహంలు కలిసి తనపై అత్యాచారం చేయించారని, బండ్ల లక్ష్మమ్మ మనవడు తనపై అత్యాచారం చేశాడని.. వీరిని కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్‌లో వేడుకున్నారు. ఈ సందర్భంగా నేతలు స్థానిక ఎమ్మెల్యేతో ఫోన్ లో మాట్లాడి.. సమస్యను వివరించి దోషులను శిక్షపడేలా, బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

ప్రకాశం జిల్లా చీమకుర్తి పట్టణానికి చెందిన ముప్పరాజు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తాను పామూరు మండలం గుమ్మలంపాడు గ్రామంలో 2002లో కొనుగోలు చేసిన తన భూమి రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఆన్ లైన్ కూడా అయిందని, అయినా కూడా దురుద్దేశంతో అబ్బూరి శేషయ్య, చావా హరికృష్ణలు ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి తన భూమిని కొట్టేసేందుకు కుట్ర చేశారన్నారు. కేసు పెడితే దానిపై వారు అరెస్ట్ కూడా అయ్యారన్నారు. తన పిల్లలు అమెరికాలో ఉండటంతో తనను చంపితే ఇక ఆస్తుల కోసం వారు ఇక్కడకు రారనే దురుద్దేశంతో శేషయ్య, హరికృష్ణ కుట్ర పన్నారని, గ్రీవెన్స్‌లో టీడీపీ నేతలను కలిసి ఫిర్యాదు చేశారు. వారి నుండి ప్రాణహాని ఉందని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మిగుంపుల సుబ్బమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తనకు తన మామ నుండి వారసత్వంగా వచ్చిన భూమి ఆన్ లైన్‌లో తప్పుల తడకగా ఉందని, వారసత్వంగా వచ్చిన భూమి కొనుగోలుగా పడిందన్నారు. ఉన్న కాస్త భూమి మరొకరి పేరు మీద ఎక్కిందని, వారసత్వంగా వచ్చిన భూమి ఆన్ లైన్‌లో ఎక్కకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, తమ భూమి ఆన్‌లైన్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

తమ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. చాలీచాలని జీతంతో సంవత్సరాలుగా పనిచేస్తున్నామని..వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకున్నారు. సుమారు 100 మందికిపైగా వచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని ప్రాథేయపడ్డారు.

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కొండాపురం మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన గోనుగుంట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమికి విడవలపాటి మాల్యాద్రినాయుడు దొంగ పత్రాలు సృష్టించి తమ పాసు పుస్తకాలను రద్దు చేయించాడని, ఈ అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. తన పేరుతో పాస్ పుస్తకాలను అందజేయాలని విజ్ఞప్తి చేశాడు.

అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం, ఉప్పలరాపల్లి గ్రామానికి చెందిన అప్పారావు విజ్ఞప్తి చేస్తూ.. వాకపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న తమ భూమిని నావికాదళ ప్రత్యామ్నాయ స్థావరం (ఎన్.ఏ.ఓ.బి) నిర్మాణానికి తీసుకుని పరిహారం ఇవ్వలేదని, దాంతో అర్థిక నష్టాలతో రోడ్డున పడిన తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కొండూరు గ్రామ రైతులు, రైతు కూలీలు విజ్ఞప్తి చేస్తూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో ఉన్న డొంక రోడ్లు పూర్తిగా ధ్వంసమై, నడవడానికి వీల్లేకుండా పోయాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలని వేడుకున్నారు.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెంలో తనకు తన అమ్మ నుండి వచ్చిన భూమిని రీసర్వే పేరుతో గ్రామ సర్పంచ్, అధికారులు కలిసి ఇతరుల పేరుపైకి మార్చి తనకు అన్యాయం చేశారని, ఈ అన్యాయానికి పాల్పడిన వారిని శిక్షించి తనకు న్యాయం చేయాలని ఒక మహిళ వేడుకున్నారు.

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామదేవులపాడు గ్రామానికి చెందిన నూతలపాటి నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. తనకు కరోనా సమయంలో ఇన్ఫెక్షన్ కారణంగా రెండు కళ్లు పోయాయని, గుండె సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్న తనకు వెంటనే చికిత్స అందకుంటే ప్రాణాలు నిలబడవని, తనకు సాయం చేసి ఆదుకోవాలని నేతలకు విజ్ఞప్తి చేయగా.. స్పందించిన నేతలు, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపారు.













### భారీ వర్షాలు, వరదల్లో దెబ్బతిన్న..

# పర్యాటక ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు

- నష్టంపై అంచనా వేస్తున్న అధికారులు
- పూర్తి స్థాయి నివేదిక అనంతరం పనులు
- మంత్రి దుర్గేష్ వెల్లడి
- దెబ్బతిన్న భవానీ ఐలాండ్, బెరంపార్క్ పరిశీలన

విజయవాడ(చైతన్యరథం): ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో విజయవాడలో దెబ్బతిన్న భవానీ ఐల్యాండ్, బెరంపార్క్ తదితర పర్యాటక ప్రాంతాల్లో త్వరతగతిన పునరుద్ధరణ చర్యలు చేపడతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం బెరం పార్క్, భవానీ ఐల్యాండ్‌కి బోటులో వెళ్లిన మంత్రి దుర్గేష్ వరద నష్టంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దెబ్బతిన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ వరదల తాకిడికి విజయవాడలో దెబ్బతిన్న పర్యాటక ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. దెబ్బతిన్న పర్యాటక ప్రాంతాల్లో నష్టం అంచనా వేస్తున్నామని, త్వరలోనే నష్టంపై అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో నివేదిక తెప్పించుకొని పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామన్నారు. మళ్ళీ విజయవాడలో పర్యాటకం పుంజుకునేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు పర్యాటక శాఖ ఈడీ పద్మావతి, ఓఎస్డీ చైత్ర వర్షిణి, డీపీఎం చైతన్య, ఏపీటీడీసీ ఈఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సీట్లు త్యాగం చేసిన నేతలను గౌరవిస్తాం

- మంచిస్థానంలో ఉంచుతాం
- పార్టీ నేతల సమావేశంలో సీఎం చంద్రబాబు




అమరావతి(చైతన్యరథం): పొత్తులో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో సీట్లు కోల్పోయిన నేతలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతో సీఎం చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం రాత్రి సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. అదేవిధంగా వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. పార్టీ నాయకులు మిత్రపక్ష పార్టీల నేతలతో సమన్వయంతో పనిచేయాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం సీట్లు త్యాగం చేసిన నేతలను గౌరవప్రదమైన స్థానాల్లో ఉంచుతామని హామీ ఇచ్చారు. త్వరలో జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను కూడా నియమిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.



# విద్యుత్ స్టోరేజీపై ప్రత్యేక దృష్టి

- సౌర, పవన్ విద్యుత్ ప్రాజెక్టుల హబ్‌గా ఏపీ
- రెన్యువబుల్ ఎనర్జీ సదస్సులో మంత్రి గొట్టిపాటి



గాంధీనగర్: విద్యుత్ స్టోరేజీకి ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా నిలిపే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికమార్ తెలిపారు. సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను మారుస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో జరుగుతున్న రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో రెండోరోజు మంగళవారం మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో చర్చించామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించారు. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు రవికుమార్ ఇన్వెస్టర్లకు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రోత్సహిస్తున్నామన్నారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇన్వెస్టర్లకు తెలిపారు. తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టిపెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్‌ను కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నామని.. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీని కోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విధానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి, ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్ టాప్ సోలార్, డీ-సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువచేసి, క్షేత్రస్థాయిలో ఇంధన భద్రత పెంచుతామని వివరించారు.

# వంట నూనెల ధరల కట్టడికి చర్యలు

- పలు ప్రాంతాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు
- 26 జిల్లాల్లోనూ ఆకస్మిక తనిఖీలు



అమరావతి(చైతన్యరథం): వంటనూనెలపై కేంద్రం కస్టమ్స్ సుంకం పెంచినందున ధరలు పెరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఏపీలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ మంగళవారం వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది పామోలిన్, ఇతర వంట నూనె(ఎడిబుల్ ఆయిల్)ల ధరల్లో పెరుగుదల, కల్తీపై అకస్మిక తనిఖీలు చేసినట్లు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అకస్మాత్తుగా పెరిగిన అనధికార నిల్వలు, ట్రేడింగ్‌పై విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాన్య వినియోగదారులపై భారంపడే ఆకస్మిక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టినట్లు డీజీ హరీష్ కుమార్ గుప్తా వివరించారు. తప్పుచేసిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పండుగల సీజన్‌లో వంట నూనెలకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో మిల్లర్లు, స్టాకిస్టులు, రిటైలర్లపై ఏకకాలంలో అకస్మిక తనిఖీలు నిర్వహించాలని రాష్ట్రంలోని అన్ని యూనిట్ల ఆర్వీఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. 12 యూనిట్ల పరిధిలో 26 జిల్లాలో సుమారు 50 బృందాలతో మిల్లర్లు, స్టాకిస్టులు, రిటైలర్లు, వ్యాపారులు, సూపర్ మార్కెట్లు, తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు జరిపినట్లు చెప్పారు. కృత్రిమ కొరతను సృష్టించి, నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు.

## పైపైకి ధరలు..

నాలుగైదు రోజులుగా వంట నూనె ధరలు పది శాతానికి పైగానే పెరిగినట్టు తెలుస్తోంది. దీంతో వినియోగదారులు నూనెను కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ధరలు ఇంకా పెరుగుతాయా.. తగ్గే అవకాశం ఉందా? అని వ్యాపారులు కూడా ఆందోళనలో ఉన్నారు. ఇందుకు ప్రధాన కారణం వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడమే. దీంతో దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లో నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నూనె ధరలపై సంబంధిత అసోసియేషన్లకు కీలక సూచనలు చేసింది. దిగుమతి సుంకం పరిస్థితిని అదనుగా తీసుకొని వంట నూనెల ధరలు పెంచవద్దని సంబంధిత సంస్థలకు కేంద్రం సూచించింది. తక్కువ సుంకానికి ఇప్పటికే దిగుమతి చేసుకున్న వంట నూనెల నిల్వలు సరిపడా మొత్తం మన వద్ద ఉన్నాయని మోదీ ప్రభుత్వం వెల్లడించింది. మన వద్ద దాదాపు 30 లక్షల టన్నుల స్టాక్ ఉందని, ఈ స్టాక్ మరో 45 నుంచి 50 రోజులకు సరిపోతుందని తెలిపింది. కాబట్టి ధరలు పెంచవద్దని సూచించింది. చౌక దిగుమతుల కారణంగా మన దేశంలో నూనె గింజల ధరలు పడిపోతున్నాయి. దీంతో మన దేశంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం ఇటీవల వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. మన రైతులకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో ఈ నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతానికి పెంచింది. పామాయిల్, సన్ ఫ్లవర్ అయిల్ పై 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. వీటిపై అగ్రికల్చర్ సెస్ కూడా వర్తిస్తుంది. ఈ క్రమంలో ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.





# దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి



- శ్రీకాకుళం నుండి శ్రీకారం చుట్టాలి
- కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్నాయుడు పిలుపు

శ్రీకాకుళం(చైతన్యరథం): దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి, అందుకు శ్రీకాకుళం నుండే శ్రీకారం చుట్టాలని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపు ఇచ్చారు. మంగళవారం ఉదయం శ్రీకాకుళం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు.. శ్రీకాకుళం శాసన సభ్యుడు గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మంగళవారం మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు అని, ఆయన నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిదిశలో పురోగమిస్తోందన్నారు. అభివృద్ధితోపాటు పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలనే ఉద్దేశంలో మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని 10 సంవత్సరాల క్రితం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దేశమంతా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో 14 రోజులపాటు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ 14 రోజులు పాటు మనం చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు.

### నీరు-చెట్టు బిల్లులు విడుదలకు

# సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి: నీరు- చెట్టు పెండింగ్ నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. నీరు- చెట్టు పెండింగ్ బిల్లులపై మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్ మంగళవారం సీఎం చంద్రబాబును కలిశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నీరు- చెట్టు బిల్లుల విడుదలపై ఈ సందర్భంగా సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులకు దశల వారీగా నిధులు విడుదల చేయాలని ఆర్థికశాఖను సీఎం ఆదేశించారు. తొలి విడతలో రూ.259 కోట్లు విడుదల చేయాలని సూచించారు.

చైతన్యరథం

# విలన్‌ను నమ్ముకుంటే వినాశనమే!

**జీఓ 1590, 1591, 1592లే సాక్ష్యం.. కేస్ స్టడీగా మారుతోన్న ఐపీఎస్‌ల కథ**

"ఐపీఎస్ అధికారినైన నేను... భారతదేశ రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని...భారతదేశ పోలీసులకు అదర్శంగా నిలుస్తానని, నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని... భయంకాని, పక్షపాతంగాని, రాగద్వేషాలుగాని లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని ప్రమాణం చేస్తున్నాను"...అని చెప్పి ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న అధికారులు.. నేడు పోలీసుశాఖ మొత్తం తలదించుకునేలా ఓ మహిళ పట్ల అమానవీయంగా ప్రవర్తించారు. ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు తీసుకునే ముందు చేసిన ప్రమాణాన్ని గాలికొదిలేశారు.

ఓ అవినీతి సామ్రాజ్య చక్రవర్తి మెప్పు కోసం తాము సీనియర్ ఐపీఎస్ అధికారులమనే విషయాన్ని మర్చిపోయి నీతిమాలిన చర్యలకు పాల్పడ్డారు. దేశ చరిత్రలోనే సీనియర్ ఐపీఎస్ అధికారులు సస్పెన్షన్‌కి గురయ్యారు అనే చెడ్డపేరును పోలీసు శాఖకు తెచ్చారు. తప్పు చేసిన వారిని శిక్షించి, బాధితులకు న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్నతాధికారులుగా ఉన్న పోలీసు అధికారులే.. బాధితులను కిడ్నాప్ చేసి, వేధించి, భయపెట్టి, సంతకాలు తీసుకుని మూడోకంటికి తెలియకుండా సెటిల్మెంట్‌లు చేశారంటే పవిత్రమైన పోలీసుశాఖపట్ల ఆ అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో నిరూపించారు. ప్రమోషన్లు, లంచాల కోసం వెంపర్లాడే ఐపీఎస్ అధికారులు నేడు వైపీఎస్ అధికారులు అని పిలుబడుతుంటే సభ్య సమాజానికి పోలీసు అధికారుల పట్ల విశ్వాసాన్ని పూర్తిగా పోగొట్టిందని చెప్పక తప్పదు. అన్యాయం జరిగితే పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని భావించే పరిస్థితుల నుండి... పోలీసుల వద్దకు వెళితే అన్యాయం జరుగుతుందనే భయాన్ని ఈ ఐపీఎస్ అధికారులు సృష్టించారు. కంచే చేను మేసిందనే సామెతను రుజువు చేసిన ఈ ఐపీఎస్ అధికారుల తీరుతో యావత్ దేశమే ఆశ్చర్యపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐపీఎస్ అధికారులు హద్దులు దాటి, రాష్ట్ర సరిహద్దులు దాటి, ఐపీఎస్ నిబంధనలను వైసీపీ జెండాతో కప్పిపెట్టి, ఏదైతే అదైంది...అనే ఉద్దేశంతో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారికి కూడా తెలియకుండా ఇతర రాష్ట్రానికి వెళ్లి, ఓ బాధిత మహిళను, తన కుటుంబ సభ్యులను కనీసం నోరెత్తకుండా బెదిరించి, ఏపీకి లాక్కొచ్చి, 40రోజులు నరకం చూపించిన ఈ ఐపీఎస్ అధికారుల తీరుపై యావత్ దేశమంతా దుమ్మెత్తిపోస్తోంది. వివరాల్లోకి వెళితే....



### ఓ పారిశ్రామికవేత్తను కాపాడడమే లక్ష్యం

ఓ సినీ నటి, మోడల్, ఉన్నత కుటుంబంలో పుట్టి, గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్న మహిళ కాదంబరి జత్వాని. సజ్జన్ జిందాల్ అనే ఓ పారిశ్రామికవేత్త వలలో చిక్కి, అన్యాయానికి గురైన జత్వాని ముంబై పోలీసులకు తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసింది. ఇది తెలిసి అప్రమత్తమైన పారిశ్రామికవేత్త జిందాల్.. తన ప్రియమైన పారిశ్రామికవేత్త, అవినీతి చక్రవర్తి, ఏపీ ముఖ్యమంత్రి స్థానంలోవున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఫోన్ చేసి జరిగింది చెప్పాడు. వెంటనే అవినీతి సామ్రాజ్యంలో కొలువుదీరి, డీజీపీ స్థానాన్ని ఎప్పుడెప్పుడు కొట్టేయాలా అని ఎదురుచూస్తున్న తాడేపల్లి ప్యాలెస్ అస్థాన ఐపీఎస్ పి సీతారామాంజనేయులును జగన్ రంగంలోకిదింపాడు. తానొక ఐపీఎస్ అధికారిననే విషయాన్ని ఐదేళ్ల క్రిందటే మర్చిపోయి, జగన్ ప్రైవేట్ సైన్యాధ్యక్షుడిగా (జేపీఎస్) కొనసాగుతున్న సీతారామాంజనేయులు తనమార్గంలో నడుస్తున్న ఇద్దరు శిష్యులు కాంతిరాణా తాతా, విశాల్ గున్నిలను తాడేపల్లి రాజప్రాసాదానికి పిలిపించుకుని "ఆపరేషన్ జత్వానీపై" చర్చించాడు. ముఖ్యమంత్రికి కావాల్సిన పనిచేస్తే తమను ఉన్నత స్థాయికి ఎత్తేస్తాడు. మనల్ని ఆపేది ఎవఁడ్రా? అని ఇద్దరూ చెలరేగిపోయారు. టీమ్‌ను సెట్ చేసుకుని ఫిర్యాదు లేకుండానే ముంబైకి టిక్కెట్లు వేసుకుని "ఆపరేషన్ జత్వానీ"ని పూర్తిచేశారు. హమ్మయ్య.. పని పూర్తైంది. మన బెర్తులు కన్ఫర్మ్ అనుకుని సుద్దపూసల్లా డిపార్టుమెంట్‌లో తిరుగుతున్నారు. సీన్ కట్ చేస్తే 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాల దెబ్బకు తాడేపల్లి రాజప్రాసాదం పునాదులు కదిలాయి. ఎన్నికల ఫలితాల సమయంలో ప్యాలెస్‌లో టీవీలు బద్దలయ్యాయి. అవినీతి సామ్రాజ్య చక్రవర్తిని నమ్ముకున్న జగన్ భక్త ఐపీఎస్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తాము గుట్టుగా చేతామనుకున్న "ఆపరేషన్ జత్వానీ" వెలుగులోకి వచ్చింది. జగన్ భక్త ఐపీఎస్ అధికారుల పాపాలపుట్ట బద్దలైంది. జీఓ నంబర్లు 1590, 1591, 1592లు చేతుల్లోకి వచ్చాయి. ఇంట్లో కూర్చోబెట్టాయి. రానున్న కాలంలో జగన్మోహన్‌రెడ్డికి ఇష్టమైన కారాగారంలో కూర్చోబెట్టినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ ఐపీఎస్‌లు చేసిన పాపాలు అన్నీ, ఇన్నీ కాదు.

### జనాన్ని ఏమార్చడమే భారతీరెడ్డి పని?

కాదంబరి జత్వానీ కేసులో తన భర్త బాగోతం ఎక్కడ బయటపడుతుందా? అని వైఎస్ భారతీరెడ్డి తెగ భయపడిపోతోంది. అందుకే తన విషపు పత్రిక సాక్షిలో కాదంబరి జత్వానీ వ్యక్తిత్వం దెబ్బతినేలా, పరువు, మర్యాదలను మంటగలిపేలా తప్పుడు రాతలు రాపిస్తోంది. జగన్మోహన్ రెడ్డి చేసే పాపాలను విషపు పత్రిక సాక్షితో కప్పిపెట్టుకుంటూ తనవంతు ఉడతాభక్తి సాయం చేస్తున్న భారతీరెడ్డి.. నేడు జత్వానీ కేసులోనూ ఇదే పద్ధతిని అనుసరిస్తోంది. కానీ జత్వానీ కూడా తనలాగే ఓ మహిళ అని, ఓ పారిశ్రామికవేత్త చేతిలో మోసపోయిందనే కనీస స్పృహ లేకపోవడం దుర్మార్గం. సొంత చిన మామను తన భర్త అమానవీయంగా చంపితేనే సాక్షి పత్రికతో రక్తపు మరకలను తుడిచేయాలని ప్రయత్నించిన వ్యక్తి భారతీరెడ్డి. ఈ దుర్మార్గపు ఘటనలో తన భర్త జగన్మోహన్ రెడ్డిని కాపాడుకునేందుకు భారతీరెడ్డి తన నాలుకను ఎన్నిసార్లు మడతపెట్టిందో ఈ సమాజం చూసింది. ఇంకా చూస్తూనే ఉంది. గత ఐదేళ్లలో లక్షలాది అమాయకపు జనాన్ని తన అధికారంతో పొట్టనపెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను సైతం భారతీరెడ్డి సాక్షి పత్రికతో కప్పిపెడుతూనే వచ్చింది. నేడు ఒక్కొక్కటిగా జగన్‌రెడ్డి పాపాల చిట్టా బయటకు వస్తుండడంతో వాటిని కప్పిపెట్టలేక భారతీరెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతోందని సమాచారం. కాదంబరి జత్వాని కేసులో జగన్మోహన్ రెడ్డి పాత్రపై పోలీసుల దర్యాప్తు లోతుకు వెళ్లిన కొద్దీ... రాష్ట్ర ప్రజలను ఏమార్చి, తన భర్త ప్రజల కోసమే పుట్టాడు, తన భర్త ఓ పెద్ద సుద్దపూస అని చెప్పడానికి భారతీరెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తూనే ఉంది. కానీ ఓ అడబిడ్డ జీవితంతో చెలగాటమాడుతున్నారని, వాళ్లకు కూడా అడబిడ్డలు ఉన్నారనే విషయాన్ని భారతీరెడ్డి, జగన్‌రెడ్డి ఏమాత్రం ఆలోచించడం లేదు.

### జగన్ రెడ్డి పాపంలో సింహభాగం భారతీరెడ్డిదే?

తన భర్త దురాగతానికి వంతపాడిన జేపీఎస్ అధికారులకు భుజం కాసి, వాళ్లను ఉత్తమ అధికారులుగా భారతీరెడ్డి తన విష పత్రికలో చిత్రీకరిస్తోంది. తాను అన్ని విధాలుగా అన్యాయానికి గురయ్యానని, తనకు కనీసం తినడానికి కూడా డబ్బులు లేకుండా జేపీఎస్ అధికారులు చేశారని, అక్రమంగా అరెస్టు చేసి, జైల్లో పెట్టి తనను, తన తల్లిదండ్రులను వేధించారని కాదంబరి జత్వానీ నడిరోడ్డులోకి వచ్చి కన్నీరుమున్నీరుగా విలపించి చెప్పినా భారతీరెడ్డికి ఒక్క మాట కూడా వినబడకపోవడం, కనబడకపోవడం విడ్డూరం. తమ వ్యాపారాలకు అండగా నిలిచిన వ్యక్తి సజ్జన్ జిందాల్‌ను కాపాడడం కోసం ముగ్గురు ఐపీఎస్ అధికారులను, మరికొంత మంది పోలీసు అధికారుల భవిష్యత్తును బలితీసుకున్న జగన్మోహన్‌రెడ్డి పాపంలో సింహభాగం భారతీరెడ్డికి కూడా ఉందని చెప్పక తప్పదు. సమాజహితం కోసం నడపాల్సిన పత్రిక, ఛానల్‌ను కేవలం తన భర్త అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలు, హత్యారాజకీయాలను కప్పిపెట్టడానికే నడుపుతున్న భారతీరెడ్డి ఓ సామాజిక విద్రోహ శక్తిగా, సమాజానికి పట్టిన చీడ పురుగుగా, మహిళాజాతిలో పుట్టిన జాతిద్రోహిగా అభివర్ణించక తప్పదు. జర్నలిజం విలువలకు ఉక్కుపాతరేసిన భారతీరెడ్డి, జగన్మోహన్‌రెడ్డిలను జర్నలిజానికి పట్టిన ఓ మాయని మచ్చగా అభివర్ణించక తప్పదు.

ఈ సమాజం, ముఖ్యంగా మహిళాలోకం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. అక్కచెల్లెమ్మలు అంటూనే మరోవైపు తన కూతురులాంటి జత్వానీకి అన్యాయం చేసిన జగన్‌రెడ్డి, భారతీరెడ్డిల దుర్మార్గాలను తెలుసుకోవాలి. జగన్మోహన్‌రెడ్డి దృష్టికోణం వ్యాపార కోణంలో ఉంటుందే తప్ప, సమాజసేవ కోణంలో ఉండదని గ్రహించాలి. జగన్మోహన్‌రెడ్డి ధన దాహానికి గత ఐదేళ్లలో లక్షమందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఎందరో మహిళల మాన, ప్రాణాలు గాల్లో దీపంలా కలిసిపోయాయని గుర్తెరగాలి. సాక్షి దినపత్రిక, సాక్షి ఛానల్ కేవలం ఈ రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి పాపాలను కప్పిపుచ్చడానికి వాడే ఆయుధాలే తప్ప, ప్రజాహితం కోసం కాదని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

- సిరి కొడాలి,
పొలిటికల్ అనలిస్ట్

## పీజీ వైద్యవిద్యలో ఇన్‌సర్వీస్ రిజర్వేషన్‌పై నేడు చర్చిద్దాం

**- పీహెచ్‌సీ డాక్టర్ల సంఘానికి ప్రభుత్వ ఆహ్వానం**

అమరావతి(చైతన్యరథం): పీజీ వైద్య విద్యలో ఇన్‌సర్వీస్ రిజర్వేషన్ విషయానికి సంబంధించి రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తో బుధవారం నాడు సమావేశమై చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ పీహెచ్సీ డాక్టర్ల సంఘం ప్రతినిధుల్ని మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ సంఘం ప్రతినిధులకు మంగళవారం సాయంత్రం సమాదారాన్ని అందించారు. ఈ సమావేశానికి ముందు ఈ విద్యా సంవత్సరంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పీజీ నీట్ పరీక్షల్లో అర్హత పొందిన ప్రభుత్వ ఎంబీబీఎస్ డాక్టర్ల వివరాల్ని కూడా తెలియజేయాలని సంఘం ప్రతినిధుల్ని



కమిషనర్ కోరారు. ఈ ఏడాది ఇన్‌సర్వీస్ రిజర్వేషన్ కింద పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొంది పీజీ పూర్తి చేసుకుని, 2027లో వీరంతా తిరిగి ప్రభుత్వ అసుపత్రుల్లో విధుల్లో చేరాల్సి ఉంది. ఆ సమయానికి వివిధ స్పెషలిస్ట్ విభాగాల్లో లభ్యం కానున్న ఖాళీలపై మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు మదింపు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పీజీ నీట్ పరీక్షలో అర్హత పొందినవారి సమాచారం మేరకు పీహెచ్సీ డాక్టర్ల డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

పీహెచ్సీ డాక్టర్ల డిమాండ్ పై మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ సి.హరికిరణ్, డిఎంఇ డాక్టర్ నరసింహం, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి బుధవారం సచివాలయంలో చర్చించనున్నారు. ఇదే విషయంపై కృష్ణబాబు గత శుక్రవారం నాడు రాష్ట్ర పీహెచ్సీ డాక్టర్ల సంఘం ప్రతినిధులతో చర్చించారు..

## మరో ప్రభుత్వ పథకం పేరు మార్పు

- 'జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్షణ పథకం' పేరు మారింది
- 'ఏపీ రీ సర్వే ప్రాజెక్టు'గా మారుస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు

అమరావతి(చైతన్యరథం): ఏపీలో ఇంతకుముందు వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన పలు పథకాల పేర్లను కూటమి ప్రభుత్వం ఇప్పటికే మార్చిన విషయం తెలిసిందే. ఇదే కోవలో ఇప్పుడు మరో పథకం పేరును మార్చింది. జగన్ సర్కార్ అమలు చేసిన 'జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్షణ' పథకం పేరును 'ఏపీ రీ సర్వే ప్రాజెక్టు'గా మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఈ స్కీమ్‌ను గ్రామాల్లో భూవివాదాలు, తగాదాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో తీసుకువచ్చామని అప్పట్లో జగన్ ప్రభుత్వం పేర్కొంది. దీనిలో భాగంగా భూముల సమగ్ర రీ సర్వే చేపట్టారు. కానీ, ఈ పథకం అచరణలోకి వచ్చేసరికి భారీ ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో బాధితులు 'శాశ్వత భూ హక్కు-భూ రక్షణ' పథకంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో, ఈ స్కీమ్ అమలు తీరును అప్పటి ప్రతిపక్షం టీడీపీ తీవ్రంగా ఖండించింది. తాము అధికారంలోకి వస్తే ఈ స్కీమ్‌ను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 'శాశ్వత భూ హక్కు-భూ రక్షణ పథకం' పేరును మారుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# వరద ముంపు బాధితులకు అండగా ప్రభుత్వం



- రాష్ట్ర మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి
- 1000 మంది బాధితులకు 10 కిలోల చొప్పున బియ్యం కిట్ల పంపిణీ

అమరావతి(చైతన్యరథం): బుడమేరు వరద బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన ముంపు బాధితులందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం విజయవాడ పంజా సెంటర్ ప్రాంతంలో నంద్యాలకు చెందిన గురు రాఘవేంద్ర విద్యాసంస్థల తరపున డైరెక్టర్లు షేక్షావల్ రెడ్డి, మౌలాలి రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున 1000 మందికి బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరద ముంపుతో నష్టపోయిన బాధితులందరినీ ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా బద్ధంగా అధికార యంత్రాంగం ఇంటింటికి వెళ్లి పరిశీలించి నివేదిక రూపొందించిందన్నారు. విపత్తు కారణంగా బాధితులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం, మంత్రివర్గం నిరంతరం శ్రమించి, చర్యలు తీసుకున్నారన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రము ఖులు, వివిధ సేవా సంస్థలు, విద్యాసంస్థలు, ఎందరో దాతలు, వివిధ వర్గాలకు చెందిన వారంతా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేస్తూ వారి వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ధన, వస్తు, వస్త్ర రూపేణా దాతలు రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు వచ్చి ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలోనే బాధితులకు చేయూతని అందిస్తున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రులు ఫరూక్, జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, టీడీపీ మైనార్టీ నాయకుడు ఎంఎస్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర పరిశ్రమల్లో మూడు నెలలకు ఒకసారి

*- సేఫ్టీ ఆడిట్ తప్పక జరగాలి: సీఎస్*



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ ప్రమాదకర పరిశ్రమల్లో మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నిర్దిష్ట లక్ష్యాలను సాధించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఐటీ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్, టూరిజం అండ్ కల్చర్, సినిమాటోగ్రఫీ, పరిశ్రమలు, వాణిజ్యం, కార్మిక, ఫ్యాక్టరీలు, తదితర విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖకు సంబంధించి మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టి అమలు చేసిన వివిధ పథకాలు, కార్యక్రమాలను పూర్తిగా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీఎస్ పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో పలు అంశాలపై అధికారులతో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, పర్యాటక శాఖ ఇన్చార్జి ఎండి అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఎస్.సురేశ్ కుమార్, పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్ వర్చువల్‌గా పాల్గొన్నారు.

# చదువు, పుస్తకాల గురించి తెలియని అజ్ఞాని జగన్

- ఉన్నత విద్యావంతుడు మంత్రి లోకేష్‌ను విమర్శించే అర్హత లేదు
- మంత్రి సంధ్యారాణి విమర్శ



అమరావతి(చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు పుస్తకాలు, చదువు గురించి ఏమైనా తెలుసా అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ధ్వజమెత్తారు. వేలాది పాఠశాలలను మూసివేసిన ఘనుడు జగన్ రెడ్డి నేడు పిల్లల చదువు గురించి కల్లబొల్లి కబుర్లు చెబుతూ, మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. టీచర్లను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టిన ఘనత జగన్ రెడ్డిదే అని ఒక ప్రకటనలో మంత్రి సంధ్యారాణి దుయ్యబట్టారు. ఏం చదివావో తెలియదు.. ఎక్కడ చదివావో తెలియదు.. ఏ స్కూల్లో తెలియదు.. ఏ కాలేజీయో అస్సలు తెలియదు. నువ్వు విద్యాశాఖ గురించి, పరీక్షల గురించి, స్టేట్, సెంట్రల్ సిలబస్ గురించి జగన్ లెక్చర్ ఇవ్వడం చాలా వింతగా, విడ్డూరంగా ఉందని సంధ్యారాణి ఎద్దేవా చేశారు. మంత్రి లోకేష్ చదువు ఏమిటో నీకు తెలుసా? విదేశాల్లో చదివిన బెస్ట్ స్టూడెంట్. అమెరికాలోని ప్రఖ్యాత స్టాన్‌ఫోర్ట్ యూనివర్శిటీలో చదివిన తెలివైన వ్యక్తి. ఆయన విజ్ఞానం ముందు నీవెంత జగన్? ఆయన గురించి మాట్లాడే అర్హత నీకు ఉందా? కనీస అవగాహన లేకుండా, రాత్రి ఆత్మలతో మాట్లాడి తెల్లారి జగన్ తీసుకున్న తప్పుడు నిర్ణయం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది. సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన వసతులు లేకుండా, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే వెయ్యి పాఠశాలల్లో పరీక్షా విధానం మార్చడం వల్ల పదో తరగతి చదువుతున్న 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆత్మలతో కాకుండా నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుండేది. కానీ నీకంటే తెలివైనవారి మాట వినవు. వినడానికి నీకు ఈగో ఎక్కువ. నీ అధికార దాహానికి పిల్లలు బలికావాలా? టీచర్లను మరుగుదొడ్ల ఫొటోలు అప్‌లోడ్ చేయమని ఒత్తిడి చేయడం లాంటి పనులు చేసిన నీ గొప్పతనం ప్రజలు మరచిపోకుండా నిన్ను ఇంటికి పంపారు. ఇప్పటికైనా పిచ్చిమాటలు మానుకో అని జగన్‌ను మంత్రి సంధ్యారాణి హితవు పలికారు.

# జెత్వానీ కేసులో జగన్ పేరు బయటకు వస్తుందన్న భయంతోనే..

*- నీలి మీడియా తప్పుడు రాతలు: మాజీమంత్రి పీతల సుజాత*

- దోషులను రక్షించేందుకే నీలి మీడియాలో తప్పుడు కథనాలు
- జగన్ రెడ్డి స్క్రిప్ట్‌తోనే జెత్వానీపై కేసులు
- చంద్రబాబు ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందనే ధైర్యంతోనే ఆమె ఫిర్యాదు
- విచారణ తరువాతే దోషులపై చట్టప్రకారం చర్యలు

అమరావతి (చైతన్యరథం): సినీనటి కాదంబరి జెత్వానీ కేసులో తన పేరు బయటకు వస్తుందనే భయంతోనే నీలి మీడియాలో జగన్ రెడ్డి తప్పుడు రాతలు రాయిస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నీలి మీడియాలో మహిళలను కించపరుస్తూ తప్పుగా రాయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ కేసులో బాధితురాలు జెత్వానీకి దేశవ్యాప్తంగా మద్దతు పెరుగుతుంటే.. ఈ నీలిమీడియా పత్రికలో మాత్రం చాలా దారుణంగా దోషులను రక్షించేందుకు, ఆమె వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ జగన్ రెడ్డి తప్పుడు కథనాలు రాయిస్తున్నారని దుయ్యబట్టారు. సాక్షి చైర్‌పర్సన్ భారతీ రెడ్డి మహిళ అయి ఉండి దారుణంగా వేధింపులకు గురైన సాటి మహిళ మీద నీచమైన రాతలు రాయించటానికి సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. కుట్రపూరితంగా మహిళలను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారు. ఇది మీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం. పోలీసు వ్యవస్థ చేతుల్లో ఉంది కదా అని నటి జెత్వానీని, ఆమె కుటుంబాన్ని దారుణంగా హింసించారు. ఈ రోజున చంద్రబాబు ప్రభుత్వం వచ్చింది కాబట్టి వేధింపులకు గురైన మహిళలకు ధైర్యం వచ్చింది. జెత్వానీ కూడా అదే ధైర్యంతో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కేసు పెట్టారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి .. జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ తోనే జెత్వానిపై కేసులు నమోదు చేసి, ముంబయి వెళ్లి బలవంతంగా ఆమెను అరెస్ట్ చేసి ఆమెను, ఆమె తల్లిదండ్రులను తీసుకువచ్చి ఎంతగానో వేధించి, చిత్రహింసలకు గురి చేశారు. గతంలో కూడా జగన్ రెడ్డిని ఆయన చెల్లెలు ప్రశ్నించిందనే అక్కసుతో మొత్తం సోషల్ మీడియాలోనే ఆమెను నీచంగా, కించపరిచే విధంగా అల్లరిపాలు చేశారు. బాబాయ్‌ని చంపేసి ఆ కుటుంబంపైనే సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెట్టారు. జెత్వానీ కేసులో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని జగన్ రెడ్డి అంటున్నారు. ఇలా మాట్లాడేందుకు జగన్ రెడ్డికి సిగ్గనిపించటం లేదా? ఇదంతా దోషులను రక్షించేందుకు సాగిస్తున్న విష ప్రచారం మాత్రమే. ఎవరి హయాంలో మహిళలపై అరాచకాలు జరిగాయో జగన్ రెడ్డి మరిచిపోయారా? ఇటీవలి ఎన్నికల్లో 11 సీట్లు వచ్చేసరికి జగన్ రెడ్డి మెదడు పని చేయట్లేదు. మీ ప్రభుత్వంలో.. మీ ప్రజాప్రతినిధులు మహిళల పట్ల ఎంత దారుణంగా ప్రవర్తించారో ఒకసారి గుర్తు చేసుకోండి. అరగంట, గంట అంటూ ఫోన్లలో సంభాషణలు, ప్యాంటులు విప్పేసి మొండి మొలతో



ఫొటోలు.. చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని. ఇటువంటివి చేసిన వారిపై జగన్ ప్రభుత్వంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి? టీడీపీలో చిన్న తేడా వచ్చిన చంద్రబాబు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారు. అది కూటమి ప్రభుత్వం విశ్వసనీయత, చిత్తశుద్ధి. చంద్రబాబు మహిళా పక్షపాతి. మహిళలకు ఏదైనా అన్యాయం జరిగితే పార్టీ వారైనా సరే వెంటనే చర్యలు తీసుకుంటారు. జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, పోలీసులు కూడా మహిళలను ఎంతో దారుణంగా అవమానించి, అన్యాయంగా కేసులు పెట్టారు. వారి మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేశారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జెత్వాని కేసు పెట్టిన తరువాత విచారణ జరిపి, నిజమేనని తేలిన తరువాతే దోషులపై చర్యలు తీసుకున్నారు. జెత్వానీ మాత్రమే కాదు.. ఎంతో మంది మహిళల మీద నేరాలు.. ఘోరాలు జరిగాయి. అయినా సరే తప్పులు కప్పిపుచ్చుకునేందుకు జగన్ రెడ్డి, ఆయన బృందం మాట్లాడుతున్న విధానం కానీ, భారతీ రెడ్డి నీలి మీడియాలో మహిళలను అవమానిస్తూ రాయిస్తున్న తప్పుడు కథనాలను కానీ ఏ మహిళ కూడా క్షమించదు. ఓ పెద్ద సార్ చెబితేనే ముంబై వెళ్లినట్లు ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని లిఖితపూర్వకంగా వాంగ్మూలం ఇచ్చారు. దీనికి జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే ఇటువంటి నేరాలు.. ఘోరాలు చేయించారు. డీజీపీకి ఎటువంటి సమాచారం లేకుండా ఇంత బాగోతం నడిపారంటే.. ఎంత దారుణంగా కుట్రలు, కుతంత్రాలు జరిగాయో తెలుస్తోంది. ఒకదాని తరువాత ఒకటి బయటకు వస్తున్నాయి. తప్పు చేసిన వారు ఎవరైనా సరే కూటమి ప్రభుత్వం గానీ, సీఎం చంద్రబాబు గానీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు. చట్ట ప్రకారమే కఠినంగా వ్యవహరిస్తాం. వైసీపీ ప్రభుత్వ హయాంలోలాగా మహిళలపై ఏది పడితే అది, ఎలా పడితే అలా మాట్లాడేస్తామంటే కూటమి ప్రభుత్వం హయాంలో కుదరదు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల వద్దకు వచ్చిన ప్రతి సమస్యను కూడా పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకుంటాం. కూటమి ప్రభుత్వంతో న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే ప్రతి ఒక్కరు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. మా ప్రభుత్వంలో ఏ మహిళ కంటి నుంచి కన్నీరు రాకుండా, అన్యాయం జరగకుండా చూస్తాం. మహిళలను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలకు న్యాయం చేస్తామని మాజీ మంత్రి పీతల సుజాత స్పష్టం చేశారు.

# బీసీల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ఉద్ఘాటన
- ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి
- ఈ ప్రభుత్వంలో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందన్న మంత్రి





అమరావతి(చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, టీడీపీ ప్రభుత్వానికి బీసీలు బ్యాక్ బోన్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ జయంత్యోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా... సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. చేతి వృత్తులకు ఆద్యుడిగానూ విశ్వకర్మను ఆరాధిస్తున్నామన్నారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేశారన్నారు. ఆయనే స్వయంగా విశ్వకర్మ జయంత్యోత్సవంలో పాల్గొనాలని భావించార న్నారు. అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా ముద్ర పడిందన్నారు. అన్న ఎన్టీ రామారావు బీసీల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు బీసీలు ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ఎన్నో కార్యక్రమాలను, పథకాలను అమలు చేశారన్నారు. 2019కు ముందు బీసీల అభ్యున్నతి కోసం అమలు చేసిన పథకాల న్నింటినీ మరోసారి వర్తింపజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ కార్పొరేషన్‌ను పటిష్టపర్చి, వెనుకబడిన తరగతులకు వెన్నుదన్నుగా చంద్రబాబు ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు.

**బీసీలకు పూర్వ వైభవం**

బడుగులు, బలహీన వర్గాల సహకారంతో చంద్రబాబు మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వంలో బీసీలు పోరాటం చేశారని, ఇప్పుడు వారి అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రారంభమైందని తెలిపారు. ఎన్నికల ముందు బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన ప్రతి హామీకీ సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. బీసీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేస్తామని, యువతకు స్వయం ఉపాధి లక్ష్యంగా రుణాలు అందజేస్తామని వెల్లడించారు. బీసీలందరికీ న్యాయం జరిగేలా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రసంగ సమయంలో సభికులతో కలిసి మంత్రి సవితమ్మ జై బీసీ...జై విశ్వకర్మ భగవాన్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. మాజీ మంత్రి నెట్టం రఘురాం మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం మంత్రి సవితమ్మను విశ్వబ్రాహ్మణులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, విశ్వకర్మ కార్పొరేషన్ జేఎండీ తనూజరాణి, జెఎండి జి. ఉమాదేవి, హైకోర్ట్ అడ్వకేట్ చేపూరి రామ స్వామి, టీడీపీ బిసి సెల్ జనరల్ సెక్రటరీ వీరంకి గురుమూర్తి, నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ, సింహాద్రి కనకాచారి, పలువురు కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో విశ్వ బ్రాహ్మణులు, బీసీలు పాల్గొన్నారు.



### మంత్రి అనగాని చేతుల మీదుగా

## వరద బాధితుల కోసం రూ.2 లక్షల సహాయం

అమరావతి (చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా రాష్ట్ర గౌడ సంఘం, గీతబంధు సేవా ట్రస్టు రెండు లక్షల రూపాయల చెక్కులను అందించాయి. వెలగపూడి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో గౌడ సంఘం నేతలు వాకా రాంగోపాల్, వీరంకి రంగారావు, తుళ్లూరు శ్రీనివాసరావు, నాయుడు రాంప్రసాద్ మంగళవారం మంత్రి అనగానికి కలిసి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమంతా కష్టపడి పని చేసి వరద నష్టాన్ని తగ్గించి వీలైనంత త్వరగా వరద ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితిని తీసుకొచ్చినట్లు మంత్రి అనగాని చెప్పారు.

# 100 రోజుల్లోగా రోడ్లపై గుంతలు పూడ్చాలి

**- అధికారులకు సీఎస్ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా తీర్చిదిద్దాలని ఆర్ అండ్ బీ అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. విద్య, ఉన్నత విద్య, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఆర్ అండ్ బీ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణం, మహిళా శిశు, గిరిజన, యువజన సంక్షేమ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆ శాఖల కార్యదర్శులతో సీఎస్ సమీక్షించారు. ఆర్ అండ్ బీ శాఖపై జరిగిన సమీక్షలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద అన్ని రహదార్లను గుంతలు లేకుండా తీర్చి దిద్దాలని ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన నిధులు మంజూరైనందున త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రధాన రహదార్లపై ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో, అవసమరైతే డ్రోన్ల ద్వారా గుర్తించి వాటిని సరి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. జాతీయ రహదార్లపై ఎలాగూ జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ గుంతలు లేకుండా చూస్తుందని, మిగతా రహదార్లపై గుంతలు లేకుండా చూడాలని చెప్పారు. అదే విధంగా రోడ్లపై గుంతలు సరిచేశాక సంబంధిత ఎఇ, డిఇఇ, ఇఇ, ఎస్‌ఇ ల నుండి వారి ప్రాంతంలోని రహదార్లకు సంబంధించి గుంతలు లేవని సర్టిఫికెట్లను తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. రోడ్లు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియను ప్రారంభించి టెండర్లు ఖరారు కాగానే గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

అంతకు ముందు విద్య, ఉన్నత విద్యాశాఖలకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద మధ్యాహ్న భోజన పథకం, ఎకడమిక్ క్యాలెండర్, నైపుణ్య శిక్షణ, వివిధ విద్యా సంస్థలకు రేటింగ్ ఇచ్చే ప్రక్రియ, ఐటిఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను పరిశ్రమలతో అను సంధానం చేసి ఇంటర్న్ షిప్, అప్రెంటీస్ షిప్ కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. మున్సి పల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు సంబం ధించి 100 రోజుల కార్యాచరణపై చర్చిస్తూ ఇంకా ప్రారంభించాల్సిన అన్న క్యాంటీన్లు, డ్రైన్లను శుభ్రం చేయడం, అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం అంశా లపై సమీక్షించారు. అదే విధంగా పంచాయితీరాజ, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి గ్రామ సచివాలయ వ్యవస్థ బలోపేతం, ఎల్ఇడి వీధి దీపాల ఏర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై సీఎస్ సమీక్షించారు.

గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద లక్షా 25 వేల గృహాలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వర్చువల్ గా పాల్గొని చెప్పారు. అనంతరం పౌర సరఫరాలు, గిరిజన, మహిళా శిశు సంక్షేమ, యువజన సంక్షేమ శాఖలకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై ఆయా శాఖల కార్యదర్శులతో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చర్చించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్, సెర్ప్ సిఇఓ వీరపాండ్యన్, ఎంఎయుడి జాయింట్ సెక్రటరీ రామ్ మోహన్ పాల్గొన్నారు. అలాగే అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, గిరిజన,మహిళా శిశు సంక్షేమ శాఖల కార్యదర్శులు కె.కన్నబాబు, సూర్యకుమారి, శాప్ ఎండి గిరీషా వర్చువల్‌గా పాల్గొన్నారు.

# ఈ ప్రపంచానికి అసలైన సృష్టికర్త విశ్వకర్మ



**- కొనియాడిన టీడీపీ నేతలు**

**- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి**

అమరావతి(చైతన్యరథం): హిందూ సంప్రదాయం ప్రకారం విశ్వకర్మ ఈ ప్రపంచానికి అసలైన సృష్టికర్త అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు పీ అశోక్‌బాబు, పీ అనురాధ, ఇతర టీడీపీ నేతలు అన్నారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం నేతలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటా నికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లడుతూ కృష్ణభగవానుడు పరిపాలించిన ద్వారకానగరంతో పాటు, పాండవులకు ఇంద్రప్రస్థ రాజభవనం, దేవతలకు అనేక రత్నశోభిత నగరాలను విశ్వకర్మ నిర్మించారన్నారు. చతుర్ముఖుడైన విశ్వకర్మ ఒక చేతిలో నీటిబిందె, ఒక చేతిలో పుస్తకం, ఒక చేత ఉచ్చు, మిగిలిన చేతుల్లో వివిధ ఆయుధాలను, పనిముట్లను కలిగివుంటారన్నారు. దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టిన రోజును హిందువులు పండుగలా జరుపుకుంటారన్నారు. విశ్వకర్మ దివ్య వడ్రంగి అని పేరుగాంచారన్నారు. మెకానిక్స్, ఆర్కిటెక్చర్‌లలో శాస్త్రమైన స్థపత్య వేదంతో ఘనత పొందారని కూడా రుగ్వేదంలో పేర్కొన్నారన్నారు. భారత భూమి వేద, జ్ఞాన భూమి అని.. నేడు ఇంజ నీర్లు, ఆర్కిటెక్చర్లు నాటి పురాణ పురుషులను ఆదర్శంగా తీసుకొని వేదాలను, గ్రంథాలను తర్కించి భారత సంస్కృతిని కాపాడేలా నిర్మాణా లను చేపట్టి.. భారతదేశ హితానికి పాటుపడాలని కార్యక్రమంలో పాల్గొన్న నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్ రామకృష్ణ, నేతలు మన్నవ సుబ్బారావు, ఏ.వి రమణ, ధారపనేని నరేంద్రబాబు, హాజీ హసన్ బాషా, హనుమంత రావు, శంకర్ నాయుడు, పీరయ్యా, బొద్దులూరి వెంకటేశ్వరరావు, లక్కోజు సత్యనారాయణ, కళిశెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# పెమ్మసాని చొరవతో గుంటూరులో స్పెషల్ ఆఫీసర్ పర్యటన

◆గుంటూరు ఛానల్ పరివాహక ప్రాంతాల్లో పర్యటన

◆కాలువ ఆధునీకరణ, విస్తరణ పనులకు చర్యలు

గుంటూరు (చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంటూరు జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, గండిపడ్డ డ్రైన్లు, వాగులు, గుంటూరు ఛానల్ పరివాహక ప్రాంతాలపై కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ప్రత్యేక దృష్టి సారించారు. మరోసారి ఇలాంటి వరద నష్టం జరగకుండా అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. రూ. 808 కోట్ల ప్రతిపాదనలతో కూడిన అంచనాలతో గుంటూరు ఛానల్ అభివృద్ధికి గాను చేపట్టాల్సిన పనులపై తొలి అడుగు వేశారు. జిల్లాలోని గుంటూరు ఛానల్, బుడంపాడు, పీకల వాగు, గుంటూరు నల్లా డ్రైన్, అనంతవరప్పాడు, 0 - 75 కి.మీ. ల పరిధిలోని కృష్ణా వెస్టన్ డెల్టా బేసిన్ లో గల కెనాల్స్ ఆధునీకరణ, విస్తరణ పనులకుగాను పెమ్మసాని గారు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఢిల్లీ నుంచి ప్రత్యేక అధికారిగా కె అర్ ఎస్ కృష్ణమ నాయుడు (ఐ అర్ ఎస్) ను ప్రత్యేక పరిశీలన నిమిత్తం గుంటూరుకు పంపారు. కాగా ఆయా ప్రాంతాలలో మంగళవారం ఆయన పర్యటించారు.



కెనాల్ బండ్స్ తో పాటు ఆధునీకరణ, విస్తరణ పనులలో భాగంగా అనుసంధానంగా పారుతున్న పలు కాలువలు, డ్రైన్ల పారుదల పరిస్థితులను కూడా సంబంధిత అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు.

**గుంటూరు నల్లాలో కలుస్తున్న పీకల వాగు డ్రైన్**

గుంటూరు నుంచి విడుదలవుతున్న మురుగునీరు పీకల వాగు గుండా గుంటూరు నఖలా డ్రైన్ లో కలుస్తున్న పలు ప్రాంతాలను స్పెషల్ ఆఫీసర్ కృష్ణమ నాయుడు పరిశీలించారు. వరదల కారణంగా ఓవర్ ఫ్లో ద్వారా డ్రైన్లు గుంటూరు ఛానల్లో కలిశాయని అధికారులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. అలాగే అనంతవరప్పాడు, గారపాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించిన క్రమంలో నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కెనాల్స్ కు గండ్లు, డ్రైన్లకు గండి పడి వరద నీరు పంట పొలాల్లో చేరాయని, తద్వారా పంట నాశనం అవడమే గాక తాము పూర్తిగా నష్టపోయామని రైతులు ఈ సందర్భంగా ఆయనకు తెలియజేశారు.

**ఆధునీకరణ, విస్తరణ**

గుంటూరు ఛానల్ ను ఆధునికరించి విస్తరణ చేపడితే మరోసారి ఈ స్థాయి వరదలు వచ్చినా వరద ముంపు ప్రమాదం జరక్కుండా చేయాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ, విస్తరణ పనులను ఎక్కడ నుంచి ఎక్కడ వరకు, ఏఏ ప్రాంతాల్లో ఎలా ప్రారంభించాలి అన్న అంశాలపై అధికారులతో మాట్లాడారు. సాధ్యాసాధ్యాలను గురించి తెలుసుకున్నారు. అలాగే నల్లమడ డ్రైన్ ఆధునీకరణ, విస్తరణ పనుల పైనా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడటం తో పాటు ఆధునీకరణలో భాగంగా భూసేకరణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ తదితర సంస్థల ద్వారా నిధుల సేకరణకు గల అవకాశ మార్గాలను అన్వేషించి త్వరలోనే గుంటూరు ఛానల్, నల్లమడ డ్రైన్ మరియు గుంటూరు నల్లా డ్రైన్ ఆధునీకరణ, విస్తరణ పనులను చేపట్టే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా కృష్ణమ నాయుడు తెలియజేశారు.



# అధైర్య పడవద్దు.. అండగా ఉంటా

◆బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పల్లె భరోసా

పుట్టపర్తి (చైతన్యరథం): అధైర్యపడవద్దు మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఓడిసి మండలం వేమారెడ్డిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు కుమారుడు మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మృతుడికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతుడు మహేశ్ తండ్రి నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు ఇటీవలే మరణించడంతో భార్య శివమ్మను పరామర్శించి ఓదార్చారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు. ఈడిగ కృష్ణమూర్తి భార్య సరస్వతమ్మ మృతి చెందడంతో ఆమె భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రోదిస్తున్న ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ఓదార్చారు.

**రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ


విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గం కండ్రికలో బుడమేరు వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 2000 విలువ చేసే నిత్యావసర వస్తువులను 300 కుటుంబాలకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భముగా టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ... పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ బాధితులకు సహాయం చేస్తోందని గూడూరు నుండి విజయవాడకు వచ్చి విజయవాడ బాధితులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని ఆశిస్తున్నానని పరుచూరి అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రాము, భాగ్యలక్ష్మి, దిలీప్, రవి, బుద్ధ రాజలింగం, వెంకటేశ్వరరావు, అంజి బాబు, రాజేష్, రాజు, పరస అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు అండగా నిలిచిన ఎం.ధారు నాయక్

◆ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1.50 లక్షల విరాళం అందజేత

విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో వరద బాధితులు సర్వస్వం కోల్పోయిన నేపథ్యంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధారునాయక్ తన వంతు సాయంగా రూ.1.50 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందజేశారు. అందుకు సంబంధించిన చెక్ ను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్వయంగా అందించారు. వరదల కారణంగా.. ఎంతో మంది నిరాశ్రయులు కాగా.. మరెంతో మంది తీవ్రంగా నష్టపోయారు. బుడమేరు వాగు మహోగ్రరూపం దాల్చటంతో.. విజయవాడకు ఈ దారుణమైన పరిస్థితి వచ్చిందని అన్నారు. విజయవాడ ప్రజల పరిస్థితి చూస్తుంటే బాధగా ఉందని కాబట్టి తనవంతు సాయంగా రూ.1.50 లక్షలు ముఖ్యమంత్రికి అందజేయడం జరిగిందని ధారునాయక్ ఈ సందర్భంగా తెలిపారు. వైసీపీ భూఆక్రమణల కారణంగానే బుడమేరుకు గండి పడిందని, ఐదేళ్ల వైసీపీ పాలనలో బుడమేరు వాగు పెద్దఎత్తున ఆక్రమణలకు గురైందన్నారు. 100 చరిత్రలో ఎన్నడూ లేని వరద ఇప్పుడు ప్రకాశం బ్యారేజీకి వచ్చిందని, ఇటువంటి సమయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నప్పటికి కొంత మంది వైసీపీ



మూకలు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ప్రకాశం బ్యారేజ్ ను కూలదోయాలనే ఉద్దేశంతోనే నదిలో భారీ పడవులను విడిచిపెట్టారని, బెజవాడ కనకదుర్గమ్మ దయవల్ల బ్యారేజ్ కి ఏం కాలేదన్నారు. ఇటువంటి దుర్మార్గానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ధారునాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెర నవీన్,సుబ్బయ్య,హనుమంతు నాయక్,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# థాంక్యూ సీఎం సార్

◆సమస్య పరిష్కారానికి చొరవ చూపించిన ఎన్ఆర్ఐ టీడీపీ సెల్

◆ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రవాసాంధ్రుడు వీరభద్రుడు

అమరావతి (చైతన్యరథం): తనకున్న సమస్యను ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ ప్రతినిధి బృందానికి తెలియజేసిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రవాసాంధ్రుడు వీరభద్రుడు వ్యాఖ్యానించారు. గుంటూరులో తన భూమికి సంబంధించిన సమస్య గత ఐదేళ్లుగా పెండింగ్ లో ఉందని, ఎన్ఆర్ ఐ టీడీపీ సెల్ హెల్ప్ లైన్ కి సంప్రదించగా వెంటనే స్పందించి తగిన సాయం చేయడం జరిగిందని, ఎన్ఆర్ఐల సమస్యల పట్ల పలు సేవలు అందిస్తున్న ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. విజయవాడ వరద బాధితులను నిరంతరం శ్రమించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదుకున్నారని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఒక లేఖ ద్వారా తన సందేశాన్ని పంపించారు. ప్రవాసాంధ్రుడు వీరభద్రుడి రాసిన లేఖ యథాతథంగా "నా పేరు వీరభద్రుడు, మా స్వస్థలం శ్రీకాకుళం జిల్లా. నేను ప్రస్తుతం బ్రూనే దేశంలో జాబ్ చేస్తున్నాను. ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ అండ్ ఎన్ఆర్ఐ ఏపీ పోలీస్ సెల్ టీమ్ వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మేము గుంటూరు జిల్లాలో గత 5 సంవత్సరాలుగా మా ఒక ప్రాపర్టీ సమస్యను ఎదుర్కొన్నాం. మంగళగిరి ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ హెల్ప్ లైన్ కి సంప్రదించగా, నాకు సహాయం చేసేందుకు వెంటనే స్పందించారు. ఈ విషయంలో వారు ఎంతో కృషి చేసి అతితక్కువ సమయంలో ఎన్ఆర్ఐ ఏపీ పోలీస్ సహకారంతో మా సమస్యను పరిష్కరించారు. తెలుగుదేశం పార్టీ తరపున ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ హెల్ప్ లైన్ టీం అందిస్తున్న సేవలకు నా ధన్యవాదాలు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు, అన్ని వర్గాల ప్రజలకు కూడా ఎన్నో సేవలు అందించడంలో ప్రథమ స్థానంలో ఉంది. అందుకు నాకు చేసిన సహాయం ఒక చిన్న ఉదాహరణ, మరియు ఇటీవల విజయవాడలో వరదబాధితుల కోసం ఎన్నెన్నో సహాయ కార్యక్రమాలు అందిస్తూ నిరంతరం శ్రమిస్తున్న గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, సేవా బృందాలకు, శ్రేయోభిలాషులందరికీ మనస్ఫూర్తిగా మా అభినందనలు. ఈ నూతన ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుంది అని ఆశిస్తున్నాను." అని తన లేఖలో పేర్కొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

◆జలవనరుల శాఖ మంత్రి నిమ్మలకు టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి వినతి

అమరావతి, చైతన్యరథం: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి, కొండ్లపూడి, దేవరపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంగళవారం మంత్రి నిమ్మలను టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ కాలువల పూడికతీత, తూములు, గేట్లకు మరమ్మతులకు సంబంధించి ఆపరేషన్, నిర్వహణ పనులను చేపట్టాలని కోరుతూ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంత్రికి వినతిపత్రం అందజేశారు. నెల్లూరు రూరల్ ఇరిగేషన్ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు.



